

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సెల్ నెం. 9949010118

నందన్ ఎలక్ట్రానిక్స్

డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ




Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 164 | ది. 2-9-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 164 | Date : 2-9-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# అసెంబ్లీకి రండి చర్చిద్దాం... వైసీపీకి సీఎం సవాల్

- తెలుగు వారికి పెన్షన్ పరిచయం చేసింది ఎన్టీఆరే
- 30 ఏళ్లక్రితమే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని.. ఏనాడూ విశ్రమించ లేదు
- కూటమి గెలిచాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- తప్పును నిలదీసే ధైర్యం ప్రజల్లో రావాలి
- రాజంపేట ప్రజ వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేసిన సీఎం
- దోబీ ఘాట్ సందర్శించి రజకులతో ముచ్చటించిన ముఖ్యమంత్రి





**రాజంపేట,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఫేక్ ప్రచారం చేయడం కాదు...అసెంబ్లీకి వచ్చి వివిధ అంశాలపై చర్చించాలని రాజంపేట ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు నాయుడు వైసీపీకి సవాల్ విసిరారు. పేదలకు సేవలో కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజంపేట మండలం బోయినపల్లిలో సీఎం పర్యటించారు. కిడ్నీ పనిచేయక మంచానికే పరిమితమైన యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి ఆమెకు స్వయంగా పింఛను అందించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అలాగే వివిధ పథకాల లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అసెంబ్లీకి రాకుండా...సోషల్ మీడియాలో, పత్రికా సమావేశాల్లో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "మొన్నటి వంకూ సిద్ధం, సిద్ధం అంటూ ఎగిరిపడిన 11 మంది వైసీపీ నేతలు అసెంబ్లీలో చర్చకు రావాలి. ఎవరు సంక్షేమం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో తేల్చుకుందాం. ఫేక్ ప్రచారాలతో ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరు. క్లెమోర్ మైన్లతో పేల్చినా చలించని నేను ఎవరికీ భయపడను. సూపర్ సిక్స్ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు మొదలు.. బాబాయ్ హత్య, డోర్ డెలివరీ రాజకీయాలు, కోడి కత్తి డ్రామాలు, గులక రాయి ఎపిసోడ్లు, పులివెందుల-ఒంటిమిట్ట ఎన్నికలు ఇలా దేని పైనైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. వాళ్లు రక్తం పారించిన సీమలో మేం నీరు పారించాం. సీమలో ఫ్యాక్షన్ మాట వినపడకుండా చేశాం. రాష్ట్రంలో రౌడీ అన్న వాడు లేకుండా చేశాం. సొంత కార్యకర్తను కారుతో తొక్కించి.. నెపాన్ని మా మీద వేశారు. మామిడి కాయలు రోడ్డుపై తొక్కించి డ్రామాలాడిన వ్యక్తులు మమ్మల్ని విమర్శిస్తున్నారు. మహిళలపై సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి ఆడబిడ్డలకు భద్రత కల్పిస్తాం." అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పింఛన్ల పంపిణీ దానం కాదు...బాధ్యత..** "పింఛన్ల పంపిణీ దానమో, ధర్మమో కాదు. అది ప్రభుత్వాల బాధ్యత. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పండుగా జరుగుతోంది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి చూశాం. ఇప్పుడు లక్షా 65 వేల మంది అధికారులు కేవలం 3 గంటల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పేదలకు పింఛన్లు అందిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు రూ. 42 వేల కోట్లు కేవలం పెన్షన్ల కోసం ఖర్చు చేశాం. ఈ సెప్టెంబర్ నెలలోనే పింఛన్ల కింద 63,61,380 మందికి రూ. 2,747 కోట్లు వెచ్చించాం. 1983లో ఎన్టీఆర్ రూ. 30తో పేదలకు పింఛనుకు శ్రీకారం చుట్టారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయ్యాక పెన్షన్ ను రూ. 75కు పెంచాను. 2014 నాటికి రూ. 200 ఉన్న పింఛన్‌ను మళ్లీ ఒకేసారి రూ. 1,000కి పెంచాం. దివ్యాంగులకు రూ. 1500 చేశాం. మళ్లీ 2018లో వృధ్యాప్య, వితంతు పెన్షన్‌ను రూ. 2,000లకు, దివ్యాంగులకు రూ. 3,000 చేశాం. ఐదేళ్లలో పింఛన్లు 10 రెట్లు, దివ్యాంగులకు 12 రెట్లు పెంచిన పార్టీ తెలుగుదేశం." అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

**ఫేక్ పార్టీ-ఫేక్ పింఛన్లు..** "గత ప్రభుత్వంలో అవయవాలు సక్రమంగా ఉన్నవారికి కూడా పింఛన్లు మంజూరు చేశారు. వారి పార్టీ కార్యకర్తలకు ప్రజల సంపదను దోచిపెట్టారు. ప్రభుత్వ ధనం దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలో వద్దో ప్రజలే చెప్పాలి. భర్త చనిపోతే భార్యకు పింఛను ఇవ్వని గత పాలకులు విమర్శలు చేస్తున్నారు. అర్హులకు మాత్రమే చెందాల్సిన సంక్షేమం.. అనర్హులకు ఇవ్వొచ్చా? వైసీపీ తీరును ప్రజలు గమనించాలి. తప్పును తప్పు అనే చెప్పే ధైర్యం ప్రజలకు రావాలి. మంచికి అండగా నిలబడాలి. అప్పుడే మాకు మరింత బలం చేకూరుతుంది. ప్రజలే నా బలం...బలగం. వారి కోసం మరింత సంక్షేమాన్ని అందిస్తాం. కూటమి ప్రభుత్వం రాగానే భర్త చనిపోయిన నెలలోనే పింఛన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రూ. 3.14 కోట్లతో కొత్తగా 7,872 మందికి వితంతు పింఛన్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో మొత్తం 8,10,182 మంది దివ్యాంగ పింఛన్లు, మెడికల్ పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు ఇస్తున్న రూ. 6 వేలల్లో రూ. 5,550 పెంచింది తెలుగు దేశం ప్రభుత్వాలే. 2 నెలలుగా పింఛను తీసుకోని 1,20,187 మందికి రూ. 101 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 11,986 మందికి రూ. 15 కోట్లు అందించడం ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం." అని ముఖ్యమంత్రి అన్నారు.

# తెలుగువాడికి అవకాశం వచ్చింది.. మద్దతివ్వండి: సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టిందనీ, రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపిందన్నారు. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలి"అని రేవంత్‌రెడ్డి కోరారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో వి.హెచ్.పి. నేతలు భేటీ



**గుంటూరు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత ఆర్గనైజింగ్ సెక్రెటరీ జనరల్ మిలింద్ పరాందే సోమవారం సాయంత్రం మంగళగిరిలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. వి.హెచ్.పి. ప్రతినిధులు రాష్ట్రంలో దేవాలయాల నిర్వహణ, అభివృద్ధి, ధార్మిక ప్రచారం, సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ యేడాది జనవరిలో విజయవాడ వేదికగా నిర్వహించిన హైందవ శంఖారావం డిక్లరేషన్ గురించి వి.హెచ్.పి. నేతలు వివరించారు. ఈ సమావేశంలో వి.హెచ్.పి. అఖిల భారత ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు, ఏపీ, తెలంగాణ క్షేత్ర కార్యదర్శి టి.సత్య రవికుమార్, రాష్ట్ర అధ్యక్షుడు ఒబిలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి వి.దుర్గా ప్రసాదరాజు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి లో తెలంగాణ రోల్ మోడల్

- మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు
- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రం లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దృష్టి ఆకర్షించేలా బతుకమ్మ పండుగ

- సెప్టెంబర్ 21 - 30 వరకు పూల పండగ
- వేయి స్తంభాల గుడిలో తొలిరోజు వేడుకలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు

**హైదరాబాద్,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఈసారి అపూర్వ రీతిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు బతుకమ్మ పోస్టర్, సావనీర్ ను ఆవిష్కరించారు. పర్యాటక శాఖ ఆద్వర్యంలో సెప్టెంబర్ 21 - 30 వరకు 9 రోజుల పాటు 9 వేడుకలు, ప్రత్యేక కార్యక్రమాల వివరాలను మంత్రి జూపల్లి వెల్లడించారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయి. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 28న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం. హుస్సేన్‌సాగర్‌లో "ఫ్లోటింగ్ బతుకమ్మ"కార్యక్రమం ఈసారి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం. ఢిల్లీ, ముంబై నుండి హైదరాబాద్‌కు వచ్చే అన్ని విమానాలలో బతుకమ్మ వెల్కమ్ డ్యాన్స్ ను ప్రదర్శిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం" అని మంత్రి జూపల్లి విరించారు. తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

# బుడమేరును ప్రక్షాళన చేసేదాకా ఊరుకోం

- నిర్లక్ష్యంను వీడి చిత్తశుద్ధితో పనులు ప్రారంభించాలి
- విజయవాడ బ్రాండ్ ని కూటమి ప్రభుత్వం దెబ్బ తీసింది
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ విమర్శ




**విజయవాడ పశ్చిమ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** విజయవాడ వరద బాధితులను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిందని, ఏడాది గడిచినా నష్ట పరిహారం ఇవ్వకుండా వంచించిందని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తక్షణమే బుడమేరు ప్రక్షాళన చేసి ముంపు భయం నుంచి విజయవాడ ప్రజలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వం స్పందించకుంటే వైయస్సార్సీపీ ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. చంద్రబాబు తన దృష్టంతా అమరావతి మీద పెట్టి విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ని దారుణంగా దెబ్బతీశారన్న వెలంపల్లి, పూడికలు తీయకపోవడంతో చిన్నపాటి వర్షాలకే వరద నీరు ఇళ్లలోకి చేరుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల సంబరాలు చేసుకుంటున్న చంద్రబాబు, ఇన్నేళ్లలో బుడమేరును ఎందుకు ప్రక్షాళన చేయలేదని ధ్వజమెత్తారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కేవలం సీఆర్డీఏకే మంత్రిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

**విజయవాడను గాలికొదిలేశారు:** పేరుకేమో అమరావతి రాజధాని, కానీ ఎక్కడా కాలవల్లో కనీసం పూడికలు తీయడం లేదు. విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీలో చిన్నపాటి వర్షానికే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక విజయవాడ బ్రాండ్ ఇమేజ్‌ని పూర్తిగా దెబ్బతీశారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఒక్క సీఆర్డీఏకి మాత్రమే మంత్రి అన్నట్టు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. నగర పాలక సంస్థల సమస్యల మీద ఆయన ఇంతవరకు రివ్యూ చేసిన దాఖలాలు లేవు. విజయవాడ అభివృద్ధిని ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. చంద్రబాబు పేరు చెబితే లిక్కర్ షాపులు తప్ప ఏ ఒక్క పథకం కూడా గుర్తురాదు. బుడమేరు ప్రక్షాళన అయిపోయిందని వినాయకుడి మండపంలో నిలబడి చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నాడని ధ్వజమెత్తారు. విజయవాడ వరదల పాపం చంద్రబాబుదే. ఆయన నిర్లక్ష్యం కారణంగానే బుడమేరు వరదలతో విజయవాడ మునిగిపోయింది. తన ఇంటిని కాపాడుకోవడానికి విజయవాడ ప్రజలను ముంచేశాడు. ఇప్పటికైనా బుడమేరు వాగును ప్రక్షాళన చేసి ఆధునికీకరణ పనులను తక్షణం పూర్తి చేయాలి. బుడమేరు వరద ముంపు నుంచి విజయవాడను కాపాడాలని వైయస్సార్సీపీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలి. లేదంటే బాధితుల పక్షాన నిలబడి వైయస్సార్సీపీ పోరాడుతుందని హెచ్చరిస్తున్నామని వెలంపల్లి అన్నారు.

# వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వాలు

- ఏపీ రైతు సంఘం ఉపాధ్యక్షుడు యల్లమందరావు



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** అఖిల భారత రైతు సంఘం డిమాండ్స్ డే సందర్భంగా కొటికలపూడిలో ఏఐకేఎస్ పతాకాన్ని రైతు నాయకుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉపాధ్యక్షుడు మల్నీడి యల్లమందరావు మాట్లాడుతూ 1991వ సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటికే నాలుగున్నర లక్షలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సంక్షోభం, ఆత్మహత్యల నివారణకు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ చేసిన విలువైన సూచనలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. వక్ర పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి (సీ 2 ం 50 శాతం) మద్దతు ధర ఇస్తామని 2014 ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి అమలు చేయలేదన్నారు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మల్నీడి గోవిందరావు, యేద్లూరి పూర్ణచంద్రరావు, యేద్లూరి సీతయ్య, మల్నీడి వెంకట మంగేశ్వరరావు, యేద్లూరి రమేష్, మల్నీడి నాగేశ్వరరావు, కొమరవల్లి పౌలు, బండి రామారావు, పీతా కొండలు, శీలం చంద్రం, శ్రీరామ గోపాలరావు, గుళ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

– మైనర్లకు భారీ జరిమానాలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నంలో వాహన తనిఖీలు రెండో రోజు సోమవారం కొనసాగాయి. చాలా మంది మైనర్లు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారికి భారీ జరిమానాలు విధించడంతో పాటు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం వల్ల వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందన్నారు. మొదటి తప్పిదమైతే కౌన్సెలింగ్ తో వదిలేస్తామని, పునరావృతమైతే జరిమాణాలు జైలు శిక్షలు క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. మితిమీరిన వేగం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, సైలెన్సర్లు తీసి విన్యాసాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని, రహదారి భద్రత కోసం ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.

# స్త్రీ శక్తి పథకం క్రింద 1,78,674 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం




**జగ్గయ్యపేట,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం క్రింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాని ఆగస్టు 15 వ తేదీన లాంచనంగా ప్రారంభించింది. ఈ పథకం క్రింద జగ్గయ్యపేట ఆర్.టి.సి డిపో పరిధిలో ఆగస్టు 31 వ నాటికి సుమారు 1,78,674 మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసినట్లు తెలుస్తోంది. జగ్గయ్యపేటలో ఎక్స్ ప్రెస్ లో 79,923 మంది, యు-పి.పల్లె వెలుగు లో 2,825 మంది, పల్లె వెలుగు లో 95,926 మంది మహిళలు ఆర్.టి.సి బస్సులలో ఉచిత ప్రయాణం ఇప్పటికే చేసినట్లు సమాచారం. ఈ పథకం క్రింద జగ్గయ్యపేట ఆర్.టి.సి డిపో సంస్థ కి సుమారు 1,13,16,161 రూపాయల నగదు భారం పడిందనే వాదనలు మేధావులు వినిపిస్తున్నారు. జగ్గయ్యపేట ఆర్.టి.సి పై పడుతున్న భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

# అలరించిన రాజబాబు గీతాలాపన



**కాకినాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక గోకులంలో" భక్తి సంగీత గీతాలాపన" కార్యక్రమం చేసిన కరక రాజబాబు ను ఘనంగా సత్కరించారు. "గీతాలపన" అనంతరం నగదు పారితోషికంతో పాటు అభినందన పూర్వకంగా గోకులం చైర్మన్ శ్రీ నారాయణం మురళి,వారి సతీమణి హిమబిందు నాగబాబును సత్కరించారు..పలుభక్తిగీతాలను శ్రావ్యంగా కుమారి భార్గవితో కలిసి యుగళంలో ఆలపించిన గీతాలు భక్తులను ఆకట్టుకొని, అలరించా యని పలువురు రాజబాబు ను ప్రశంసించారు.

# ఉత్సాహంగా టిడిపి కార్యాలయంలోని గణనాధుని ఊరేగింపు





**మంగళగిరి,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఆది వారం మంగళగిరి తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యా లయం నుండి బకింగ్ హామ్ కెనాల్ తాడేపల్లి వరకు గణనా థుని విగ్రహం ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు ఎంతో ఉత్సాహంగా తెలుగుదేశం జెండాలు పట్టుకొని ఉత్సాహంగా వినాయక నిమజ్జనం యాత్ర సాగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఏవి రమణ, పర్చూరు కృష్ణ, టిడిపి అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, శ్రీధర్ తెలుగుదేశం పార్టీ నా యకులు, మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా విరివిగా పాల్గొన్నారు.

# ప్రేక్షకులను అలరించిన చిన్నారుల అష్ట వినాయక ఆంగికాభినయ ప్రదర్శన





**విశాఖపట్టణం,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** వినాయక చవితి సందర్భం గా విశాఖపట్టణం నగరంలోని అతిపెద్ద గాజువాక 'సెలస్ట్' అపార్ట్మెంట్ లో చిన్నారుల అష్ట వినాయక ఆంగికా భినయ ప్రదర్శన వందలాది మం ది నివాసితుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఐదు రోజులపాటు విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరునికి రాత్రి వైభవోపేతంగా నిమ జ్జనోత్సవం జరిగింది. ఈ సందర్భంగా మూడు గంటల పాటు జరిగిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ప్రధానంగా దాదాపు 25 మందికి పైగా చిన్నారులలో 8 మంది వినాయకుడు, మరో 8 మంది పార్వతి పాత్రలలో వినాయకుని చరిత్రను సంక్షిప్తంగా కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించి, అలరించారు. నైతిక విలువలు కలిగిన, నీతి నిజాయితీని పెంపొందింపజేసే చరిత్రతో పాటు ముఖ్యంగా పురాణేతిహాసాలను మరిచిపోతున్న నేటికాలంలో ఇలాంటి రూపకాలు ముఖ్య సందర్భాల్లో నివాస ప్రాంతాలు, విద్యాసంస్థల్లో ప్రదర్శితమయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# జర్నలిస్టు మిత్రునికి సహచర జర్నలిస్టుల సత్కారం





**గుంటూరు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ప్రముఖ జర్నలిస్టు, రచయిత పున్నా కృష్ణమూర్తి ని గుంటూరులో రెండున్నర దశాబ్దాల క్రితం వివిధ దినపత్రికలలో స్టాఫ్ రిపోర్టర్లుగా, రిపోర్టర్లుగా పనిచేసిన ఆయన సహచరులు ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో పున్నా కృష్ణమూర్తి రచించిన " ధరిణికోట – నాగార్జునకొండ శిల్పసంపద సచిత్ర వ్యాససంకలనం " పుస్కకావిష్కరణ సభ మాజీమంత్రివర్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ అధ్యక్షతన జరింగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, సయ్యద్ నశీర్ అహమ్మద్, యస్. రవికుమార్, యస్.యం. సందాని, బి.యల్. నారాయణ, అవ్వారు శ్రీనివాసరావులు పున్నా కృష్ణమూర్తిని దుశ్శాలువతో సత్కరించి రెండున్నర దశాబ్దాల క్రితం నాటి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.

# పేదవారి బతుకులకు ఆసరా.. ఎన్టీఆర్ భరోసా

● దేశంలో అత్యధిక పింఛన్లు ఇచ్చేది కూటమి ప్రభుత్వం ఒక్కటే ● పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్





**రామచంద్రపురం/ కాజులూరు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం లోని వెల్ల, జల్లి పేట, కమ్మవారి సావరం, ముచ్చుమిల్లి గ్రామల్లోనూ, కాజులూరు మండలంలోని జగన్నాథగిరి తదితర గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎంపీడీవో జె రాంబాబు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# "జీవో 84"ను సవరించి చిన్న, మధ్య తరహా దిన పత్రికలకు అక్రిడేషన్లు పెంచాలి

● జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) డిమాండ్ ● స్పందించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 84ను సవరించి చిన్న,మధ్యతరహా పత్రికలకు అక్రిడేషన్లు పెంచాలని జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పాత్రికేయుల సమస్యలను గుర్తించి మెరుగైన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడానికి నియమ నిబంధనలను విడుదల చేయడం పట్ల"జాప్"హర్షం వ్యక్తం చేసింది.ఇటీవల విడుదల చేసిన ప్రెస్ అక్రిడేషన్స్ జీవోఎం. ఎస్ నెం. 84/ 2025 సవరించాలని కోరుతూ ప్రభుత్వానికి పంపే నిమిత్తం జాప్ ప్రతినిధి బృందం సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతి పత్రాన్ని అందజేశారు. జెసి రాహుల్ మీనా స్పందిస్తూ ప్రభుత్వానికి పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ఎస్.ఎమ్.కృష్ణంరాజు మాట్లాడుతూ ఈ జీవో స్థానిక చిన్న,మధ్య తరహా దినపత్రికలకు నష్టం కలిగించే విధంగా ఉందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం స్థానిక దినపత్రికల జర్నలిస్టులకు ప్రెస్ అక్రిడిటేషన్లు తగ్గిస్తే ఈ జీవోతో అంతకంటే తగ్గే ప్రమాదం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్ఎస్.కనకాద్రి మాట్లాడుతూ గతంలో 10 అక్రిడేషన్లు పొందిన నాన్ ఎంప్యానల్డ్ దినపత్రికలకు, పదివేల లోపు సర్కులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ దినపత్రికలకు పెంచకపోగా 4కు కుదించడం దారుణమన్నారు. ఆయా పత్రికలకు స్టేట్ హెడ్ క్వార్టర్, పబ్లికేషన్ సెంటర్, ఉమ్మడి జిల్లాలలో నియోజక వర్గాల వారీగాను,ఇతర జిల్లాల్లోనూ అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి (అప్పటి ప్రతిపక్ష నేత)నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని, గత ప్రభుత్వం ప్రెస్ అక్రిడిటేషన్లు ఘోరంగా తగ్గించి వేసిందని,తాము అధికారంలోకి వస్తే పెంచుతామని నాగ్దానం చేశారని, గత సంవత్సరం నవంబర్ 29న సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అమరావతిలో జర్నలిస్టు సంఘాల ప్రతి నిధులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇదే విషయంపై మరొకసారి వాగ్దానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంతెన శ్రీనివాస వర్మ,కమిటీ సభ్యులు ప్రకాష్,కుమార్,ఫరీద్,బాల, వెంకట్,కెజెడబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 13 న కాంట్రాక్టు లెక్చరర్స్ రౌండ్ టేబుల్ సమావేశం

-జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యంగొర్ల విజ్ఞప్తి





**రాజమహేంద్రవరం,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఎలక్షన్ కోడ్ కారణంగా చివరి దశలో నిలిచిపోయిన కాంట్రాక్టులెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పునః ప్రారంభించాలని,మే నెలకు సంబందించిన 2024 మరియు 2025 వేతనాలు వెంటనే విడుదల చేయాలని,62 సంవత్సరాలకు పదవీవిరమణ వయసు పెంచాలని తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 13న విజయవాడ,యు.టి.ఎఫ్ హెూం లో ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, కర్షక,విద్యార్థి,మరియు ప్రజా సంఘాలు,అభ్యుదయ వాదులు, మేధావులు, అన్ని రాజకీయపార్టీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ తలపెట్టామని కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాణిక్యంగొర్ల పేర్కొన్నారు. సోమవారం విజయవాడ యు టి ఎఫ్ హెూంలో రాష్ట్ర కమిటీ అత్యవసర విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తమ డిమాండ్ లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి అక్టోబర్ 11,12 తేదిల్లో మహిళా దీక్షలు,అదే నెల 23కి యాక్ట్ 30 గవర్నర్ ఆర్డినెన్స్ వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాదయాత్ర చేపడతామని భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు.ఈ సమావేశానికి కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ జెఏసి చైర్మన్ ఎ.వి.నాగేశ్వరావు,ఉన్నత విద్యాపరిరక్షణ సమితి చైర్మన్ పి.రాజగోపాల్,475అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా.కొప్పిశెట్టి సురేష్ లు ముఖ్య అతిధులుగా హాజరై తొంభైశాతం పూర్తయిపోయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ రెగ్యులరైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేసి వారికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా వై.జాన్ బాబు,ఆర్గనైజషనైజింగ్ సెక్రటరీగా బిజె గాంధీ,జాయింట్ సెక్రటరీగా కె.శేషగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.ఉమాదేవి,వైస్ ప్రెసిడెంట్ గా పి.ముద్దుబాబు,లేడీ సెక్రటరీగా ఎస్.లతా,అసోసియేషన్ ప్రెసిడెంట్లుగా చంద్రప్ప,బి.కాశీ రత్నం ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా పి.వేణుగోపాల్ రాజు, రాబర్ట్, ఎన్.నాగమణి, వి కోటేశ్వరరావు లు రాష్ట్ర కమిటీకి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం దాటిపోయినప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉపముఖ్య మంత్రి,విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ లను కలిసి నప్పటికీ ఫలితం లేదని వాపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యల్ని సానుకూలం దృక్పధంతో అలోచించి త్వరిత గతిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.రాబర్ట్,కొప్పిశెట్టి లతారాణి,షేక్ ఖాదర్ వలి,పాలిటెక్నిక్ మరియు డిగ్రీ కళాశాల రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర రెడ్డి,సాయి రాజు,ఆర్.స్వాతి,డా.కె.ప్రభాకర్,దాసరి రాజు, పి.నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆర్థిక భరోసా -ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





**మైలవరం,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆర్థిక అవసరాలకు భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు.మైలవరం నియోజకవర్గ కేంద్రంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం మండలం లోని 37 మందికి రూ.14,14,111 లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు.అనంతరం లబ్ధిదారు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మీట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇంటిమల ప్రవీణ



**నందిగామ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** తెలుగు నాడు అంగన్వాడీ డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంటిమాల ప్రవీణ ను రాష్ట్ర మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైనట్లు సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ప్రకటన వెలువడినది. ప్రవీణ సుదీర్ఘకాలం పాటు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలుగా కొనసాగుతు న్యాయవాది వృతిని కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వ విప్,శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యకు అత్యంత సన్నిహితంగా ఉండే ఈమె ప్రతి కార్యక్రమంలో చేదోడువాదోడుగా ముందుంటారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన తంగిరాల సౌమ్య, కె డిసిసి బ్యాంకు అధ్యక్షుడు నెట్టెం రఘురాం, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని శివనాథ్ లకు ప్రవీణ ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకి పదవి కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,లోకేష్ లకు కృతజ్ఞులు తెలిపారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షునిగా గూడవల్లి కృష్ణార్జున రావు



**పెడన,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గూడవల్లి కృష్ణార్జున రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు అమరావతి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నూకాలమ్మ చేతుల మీదుగా కృష్ణార్జునరావు నియామక పత్రాన్ని అందుకున్నారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామర్తి వెంకటేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శిగా కాలేపు సూరిబాబు జిల్లా కార్యనిర్వాణా కార్యదర్శిగా వేముల ప్రసాద్ పెడన నియోజకవర్గ అధ్యక్షునిగా వీరంకి శ్రీనివాసరావు కార్యదర్శిగా పరసా అమలేశ్వరరావు పెడన మండల అధ్యక్షునిగా మట్టా వెంకటేశ్వరరావు గూడూరు మండల అధ్యక్షునిగా సిరివెళ్ల శ్రీనివాసరావు నియామక పత్రాలు కృష్ణయ్య చేతుల మీదగా అందుకున్నారు

# రిక్షా కార్మికునికి రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్ చేయూత



**కాకినాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన రిక్షా కార్మికునికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం తనయుడు పంతం సందీప్ రిక్షా కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేసి ఉపాధి కల్పించారు.కార్మికుడు మారిష్ తన రిక్షాలో మంచినీరు,టెంట్ హౌస్ సామాన్లు సప్లై చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. కొన్ని రోజుల క్రితం మారీష్ రిక్షా దొంగలించబడటంతో తన ఉపాధి ఉపాధి కోల్పోయాడు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ వెంటనే స్పందించి నూతన రిక్షాను కొనిచ్చి రిక్షా కార్మికుని ఆదుకున్నారు.ఈ సందర్భంగా ఇంద్రపాలెం జనసేన నాయుకులు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు సందీప్ కు జనసేన ఇంద్రపాలెం గ్రామ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరెన్నో ఇలాంటి సేవా కార్యక్రమాలు చెయ్యాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గవర శ్రీరాములు,పల్లా జగదీష్,పల్లా విజయ్, మణికుమార్,రాయుడు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నందమూరు లో పెన్షన్ లు పంపిణీ చేసిన ఎం ఎల్ ఎ కృష్ణప్రసాద్



**పెడన,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** నియోజకవర్గం లోని పెడన మండలం నందమూరు గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం ఉదయం పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే పింఛన్ నగదును వారికి అందజేశారు. లబ్ధిదారులతో పాటు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీ కల్లా నగదు అందిస్తున్నాం కేవలం అనర్హుల తొలగింపు ప్రక్రియ మాత్రమే నిర్వహిస్తున్నామని అసత్యాలు నమ్మవద్దని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకట నగేష్ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ నందమూరు పి ఎ సి ఎస్ అధ్యక్షుడు మన్నే శ్రీనివాసరావు నీటి సంఘం అధ్యక్షుడు పరసా నాగరాజు పాలకేంద్రం అధ్యక్షుడు నెక్కంటి వెంకట సుబ్బారావు పంచాయితీ కార్యదర్శి కొల్లిపర జానకి కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5వ తారీఖు మెగా జాబు మేళ



**తిరువూరు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు శుభవార్త తెలిపిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుఈ నెల 5 వ తేదీన ఉదయం 9:00 గంటలకు తిరువూరు వాహిని ఇంజనీరింగ్ కాలేజీలో అమర్ రాజా కంపెనీ వారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారుఒకేసారి తిరువూరు నియోజకవర్గంలోని 600 మంది నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు అమర్ రాజా కంపెనీ వారునియోజకవర్గంలోని 10th (పాస్ or ఫెయిల్),ఇంటర్(పాస్ or ఫెయిల్),ఐటీఐ(పాస్ or ఫెయిల్)అయిన నిరుద్యోగ యువత ఈ అవకాశం ఉపయోగించుకొని ఉద్యోగులుగా మారాలని కోరారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశం ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

# కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు!!

- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం
- డ్రోన్స్, డీజే సౌండ్ సిస్టమ్ ఉపయోగిస్తే కఠిన చర్యలు
- ఉల్లంఘిస్తే సిటీ యాక్ట్ ప్రకారం కేసులు
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లు కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ప్రకటనలో వివరాలను వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం అని, డ్రోన్స్, డీజే సౌండ్ సిస్టమ్ ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సీపీ సూచించారు. ప్రజలు పోలీసులకు ఈ నేపథ్యంలో సహకరించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.

## వై డబ్ల్యూఏ అసోసియేషన్ మండపాన్నీ సందర్శించిన మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి సెప్టెంబర్ 1(వార్తాప్రభ):** వినాయక నవరాత్రుల్లో భాగంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని వైడబ్ల్యూఏ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సకల విఘ్నలు తొలి సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూఏ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్,మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్,శ్రీనివాస్ గౌడ్, కాలనీవాసులు, మహిళలు, తదతరులు పాల్గొన్నారు

## గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ "రాగం"





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 1 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాలను సందర్శించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వెజిటేబుల్ మార్కెట్ లోని గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మార్కెట్ డెవలప్మెంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు.ఇటీవలే జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి మార్కెట్ పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో చర్చించి పనులను ప్రారంభించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,కే.రాంచందర్,లక్ష్మినారాయణ గౌడ్,నారాయణ,కర్ణాకర్ గౌడ్,లక్ష్మా రెడ్డి,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,గోవింద్ చారీ,గోపి యాదవ్,మార్కెట్ సభ్యులు శ్రీనివాస్,ఖాజా పాషా,పాండు,మొయిన్ మరియు వెంకటేష్,హరి స్థానిక వాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పథకాల క్యూఆర్ కోడ్ ను ప్రదర్శించిన వైసిపి ఇన్చార్జి



విస్సన్నపేట ,సెప్టెంబర్ 1 (వార్తాప్రభ) స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ మాట్లాడుతూ అలవి గాని హామీలిచి గద్దెనెక్కారని ఎన్నికల ముందు టిడిపి హామీలు ఇచ్చిన క్యూ ఆర్ కోడ్ పథకాల వివరాలు వచ్చే పోస్టర్ ను సభలో ప్రదర్శించారు. ఇసుక మైనింగ్ దోపిడీ జరుగుతోందని స్వామి దాస్ ఆరోపించారు. మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామస్థాయి నాయకులు వైసిపి కార్యకర్తలు సానుభూతిపరులు జోష్వా పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎందుకు పెట్టిన జయం మనదేనని ముక్త కంఠంతో నినాదించారు.

# వెలవెలబోతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్!!

- తరగతి గదుల్లో కానరాని నిరుద్యోగ యువత
- రూ2 కోట్ల నిధులతో భవన ఆధునీకరణ
- అట్టహాసంగా ప్రారంభం చేసిన ఉప ముఖ్యమంత్రి
- భవనంలో ఊడ్చేవారు కూడా కరువేనా?
- సింగరేణి సిఎండి ఆలోచనను ముందుకు తీసుకుపోవడంలో అధికారులు ఫెయిల్?
- నిర్లక్ష్యం ఎవరిది... నిరంతర శిక్షణ తరగతులు ఎందుకు నిర్వహించడం లేదు?







**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ ఇప్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం( స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ) అధికారుల నిర్లక్ష్యంతో వెలవెలబోతున్నదని, నిత్యం తరగతుల నిర్వహణ కొనసాగడం లేదని, కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునీకరించిన భవనం నిరుపయోగంగా మారింది అని తీవ్ర ఆరోపణలు యువత, తల్లిదండ్రుల నుంచి వ్యక్తం అవుతున్నది. రూ2 కోట్ల నిధులతో భవన ఆధునీకరణ చేసి సింగరేణి గడ్డపై సింగరేణి సంస్థ ఆర్జీవన్ ఏరియా పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా తన స్వహస్తాలతో కేంద్రాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ మంచి ఆలోచనతో కేంద్రం ప్రారంభం చేసినప్పటికీ ప్రస్తుతం శిక్షణ తరగతులు కొనసాగడం లేదు. యువత ఆసక్తిని కనబరచడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యాధునిక వసతులు కలిగిన కేంద్రంలో నిరుద్యోగ యువత శిక్షణ తీసుకోకపోవడం వెనక సంస్థ పరిధిలోని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం సైతం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రచారం నిర్వహణలో మొదటి స్టెప్ లోనే ఉన్నట్లు అర్థమవుతున్నది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న మాదిరిగా కనీసం భవనంలో ఊడ్చేవారు కూడా కరువయ్యారంట. ఏది ఏమైనా నిర్లక్ష్యం వీడి, నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండే వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంపై సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చొరవ చూపి సమస్యలు పరిష్కరించాలని ఏడాది పాటు నిరుద్యోగ యువతకు ఈ యొక్క వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం అందుబాటులో ఉండాలనేది డిమాండ్.

# ప్రభుత్వ పాలనపై బీజేపీ సంధ్యక్క ఫైర్!!

- ప్రజా పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే
- తెలంగాణలో అన్నింటా విఫలమైన కాంగ్రెస్
- అటకెక్కిన 6 గ్యారంటీల అమలు ఎప్పుడు?
- ఎల్లంపల్లి భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి
- గోలివాడ గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
- రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి






**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ పాలనపై బీజేపీ గుర్రుగా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సోమవారం అంతర్గాం మండల తహశీల్దారుకు రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ముందుగా ధర్నా నిరసన నిర్వహించిన బిజెపి నాయకురాలు ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు ప్రజలకు అందలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలపైనే మా పోరాటం అని, ప్రజల తరపున ఆందోళన, నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఎల్లంపల్లి భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి అని గోలివాడ గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు ఏం తేడా లేదు అని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీ నాయకురాలిగా మాపై ఉంది అని అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం తమ వంతు బాధ్యతగా తక్షణమే స్థానిక సమస్యలన్నీ పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, అపర్ణ, సంజీవ్, సంతోష్, లక్ష్మ ణ్, మల్లేష్, సత్యం, విజయ్, తిరుపతి, రాము, అంజి, హరీష్, అనిల్, రాజశేఖర్, పద్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# మెగా స్పెషల్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు!!

- ఏడు రోజుల శిబిరంలో పాల్గొన్న డిగ్రీ స్టూడెంట్స్
- సామూహిక వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్
- విద్యార్థుల వ్యక్తిత్వానికి, సామాజిక స్పృహకు ఎన్ఎస్ఎస్
- శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.మనోహార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 1 (వార్తాప్రభ ప్రతినిధి)** నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) సామూహిక వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుంది అని శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.మనోహార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజుల మెగా స్పెషల్ క్యాంపులో పాల్గొన్నారు. స్పెషల్ క్యాంపు ప్రారంభ సమావేశంలో డాక్టర్ మనోహార్, ఇతర అధికారులు మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల వ్యక్తిత్వాన్ని, సామాజిక స్పృహను పెంపొందిస్తుంది అని అన్నారు. విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, సమస్యలకు పరిష్కారాలు కనుగొనడానికి, బృందంతో కలిసి పనిచేయడానికి, సమూహ జీవనాన్ని నేర్చుకోవడానికి, బాధ్యతలను పంచుకోవడానికి అలాగే జాతీయ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి సహాయపడుతుంది అని తెలిపారు. ఏడు రోజుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న వందమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొదటి రోజున కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. మట్టిని చదును చేశారు. చెత్తను ఏరివేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు రవీందర్ రెడ్డి, హనుమంతరావు, ఎన్టిపిసి అధికారులు జార్జి, విక్టర్, డిపిఓ ప్రసాద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాంబశివరావు, లెక్చరర్లు డాక్టర్ డి.కిరణ్మయి, డాక్టర్ నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దెల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.




# కాళేశ్వరం ప్రాజెక్టు పై కుట్రలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**కేంద్రంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఎదుర్కొంటాం**
**బా.రా.స. నేత రవీందర్ యాదవ్.**




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 1 (వార్తాప్రభ)** :కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కుట్రలకు పాల్పడుతున్నదని శేరిలింగంపల్లి యువనేత,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు.సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకు అప్పగించడాన్ని రవీందర్ యాదవ్ తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను శాశ్వతంగా మూసేసి, నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు సీఎం రేవంత్ కుట్రలో భాగం ఇదన్నారు.సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే ప్రాజెక్ట్‌ను పూర్తిగా మూసేయడమేనని యువనేత రవీందర్ యాదవ్ మండిపడ్డారు. నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చినట్లు అని ప్రశ్నించారు.దీని వెనుక ఉన్న శక్తులు,వాటి ఉద్దేశాలేమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు.బీజేపీ,కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను శేరిలింగంపల్లి గులాబీ శ్రేణులు ఎదుర్కోవాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదన్నారు.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి,కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు.ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం,వాళ్లు చేస్తున్న కుట్రే అని సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు.కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు.ఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి,చంద్రబాబు,బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నట్లు దుయ్యబట్టారు.కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు.కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అన్నారు.బడే భాయ్..చోటే భాయ్ లు కలిసి కేసీఆర్‌ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారన్నారు.తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కిందన్నారు.తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లని వ్యక్తి,జై తెలంగాణ నినాదం చేయని వ్యక్తి,తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజలంతా గమనిస్తున్నారని,ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ప్రశాంత వాతావరణం లో గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు

**అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా**



**హైదరాబాద్ : సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి** ప్రశాంత వాతావరణం లో గణేష్ నిమజ్జనోత్సవ వేడుకలు జరగాలని అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఆకాంక్షించారు. నిమజ్జనోత్సవానికి సంబంధించి భక్తుల కోసం అవసరమైన సహకారం అందించేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. సోమవారం తెలంగాణ అగ్రవాల్ సమాజ్ కేంద్ర కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, ఉపాధ్యక్షుడు రూపేష్ అగ్రవాల్, గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్, కార్యాలయ మేనేజర్ పవన్ డోకానియా, సహ మేనేజర్ శీతల్ అగ్రవాల్, కార్యాలయ సిబ్బంది రాజు , శివ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అనిరుధ్ గుప్తా మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో సామూహిక గణేష్ నిమజ్జనోత్సవాలు జరగనున్న దృష్ట్యా అగర్వాల్ సమాజ్ సభ్యులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ఒక లక్ష ఒక్క రూపాయికి గణనాధుని లడ్డును దక్కించుకున్న జయకుమార్ గుప్త



**కూకట్ పల్లి సెప్టెంబర్1(వార్తాప్రభ):**కొల్లరు.. ఫేస్ ..2, కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డు ను ఒక లక్ష ఒక్క రూపాయికి బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93..బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాధుని లడ్డును ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ పాడుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం జయకుమార్ మాట్లాడుతూ విగ్నేశ్వరునికి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని, గణనాధిని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకివడం తన అదృష్టమన్నారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93..బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానని జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జేడి కి వీడ్కోలు నూతన జేడీకి స్వాగతం

***గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్.***



**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి** పెద్దపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా పనిచేసిన బి.శంకర్ ప్రమోషన్ లో భాగంగా ఇటీవల మేడ్చల్ జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో విజయ్ భాస్కర్ ఈరోజు చార్జీ తీసుకున్న సందర్భంగా బదిలీపై వెళ్లిన డా. శంకర్ ను, నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయభాస్కర్ ను గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలారపు పర్వతాలు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, ధర్మారం మండల అధ్యక్షులు, జంగ మహేందర్ యాదవ్ లు పాల్గొన్నారు.



# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం-బండి రామకృష్ణ.

**మచిలీపట్నం సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి** జనసేనపార్టీ రథసారథి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు.మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 2 మంగళవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో ఉదయం 8 గంటలకు కేక్ కటింగ్ తో ప్రారంభిస్తామని అన్నారు. తదుపరి గరాల దిబ్బ గ్రామానికి చెందిన యేసు రాజు విద్యుత్ ఘాతం తో కాలు చేయి కోల్పోయి ఉన్నందున మైత్రి ఫౌండేషన్ ఎన్నారై చలమలశెట్టి



బాలాజీదాతల సహకారంతో 90,000వేలరూలతో కృత్రిమ కాలును బాధితునికి అందజేస్తామన్నారు. మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు అలానే పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నియోజక వర్గ నగరపాలక సంస్థ మండల పరిధిలో పలుచోట్ల జనసేన పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అన్నదానాలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,పేదలకు ఆర్థిక సహయ పలు సేవా కార్యక్రమాల ద్వారా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకను సేవా దినోత్సవం గా ముగిస్తామని బండి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు కూటమి నాయకులు అందరూ ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు డివిజన్ ఇన్చార్జిలు పట్టణ మండల జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చేజర్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**చేజర్ల సెప్టెంబర్ 01 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు సీనియర్ టిడిపి నాయకులు మరియు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనల మేరకు మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.టిడిపి నెల్లూరు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రావి పెంచల రెడ్డి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు దేవతి రమేష్ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.లతీఫ్ షేక్.దావూద్ షేక్ మస్తాన్ షరీఫ్ మాదాల కమలేష్ నాయుడు బొలికర్ల అభి పాల్గొన్నారు.

## చల్లటి గాలికి కునుకు తీసిన జిల్లా అధికారి.



**మచిలీపట్నం సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కునుకు తీసిన జిల్లా అధికారి. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో ప్రజల వద్ద నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరిస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ వెనుక కూర్చున్న మెప్మా పిడి చల్లగా కునుకు తీశారు. జిల్లావ్యాప్తంగా పలు సమస్యలతో మీ కోసం సమావేశ మందిరం ప్రజలతో కిక్కిరిసి హడావిడిగా ఉన్న సమయంలో మెప్మా పీడీ ప్రజల పని ప్రజలదే మా పని మాదే అన్నట్టు చల్లటి ఏసి గాలికి సేద తీరటం గమనార్హం. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెనక కూర్చున్న జిల్లా అధికారి నిద్రపోతూ సేద తీరటం ఓ విలేఖరి కెమెరాకు చిక్కింది. బహుశా ఆయన రాత్రి సమయంలో నిద్రపోకుండా తన శాఖ మెప్మాను ప్రగతి పథంలో ఎలా నడిపించాలని ఆలోచనతో నిద్ర లేకపోవడం వలన కలెక్టర్ కార్యాలయంలో మీకోసం లో పాల్గొన్న ఆయన చల్లటి వాతావరణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇలా కునుకుతీస్తూ కనిపించారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పింఛన్ల పంపిణీ



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 1 ( వార్త ప్రభ)** కూటమి ప్రభుత్వం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య ఆదేశాల మేర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ప్రతి నెల ఒకటోవా తేదీన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పెనుగంచిప్రోలు తూర్పు బజారు దళిత వాడలో అంగన్వాడీ టీచర్ దామాల. వాణి, పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల. రవికుమార్ తో కలసి ఇంటింటి కీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. వర్షం లోనూ పెన్షన్ పంపిణీ చేస్తుండటంతో వృద్ధులు, లబ్ధిదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాఖంబరి విఘ్నేశ్వరుడు గా భక్తులకు దర్శనం.....



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 1( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని పడమట బజార్ లో వేంచేసి ఉన్న శ్రీ అంబికేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగు తున్న నవరాత్రుల ఉత్సవాల్లో ఆరవ రోజు అయిన సోమవారం స్వామివారిని శాకాంబరిగా అలంకరి ంచారు. శాకాంబరి విఘ్నేశ్వరుడిగా భక్తులకు దర్శనమిస్తున్న స్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కావలసిన సౌకర్యాలను కమిటీ సభ్యులు పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి.

## సమాజంలో పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం.

***అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. ఐవీఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు రూ.67 లక్షలు సహాయం.***



**చల్లపల్లి: అవనిగడ్డ: సెప్టెంబర్ 1(వార్తాప్రభ ప్రతినిధి)**సమాజంలో పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఐవీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన ఇంజినీరింగ్ విద్యార్థులకు లాప్ టాప్స్, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ సర్వ మతాలు దాతృత్వాన్ని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. పొరుగువారికి సహాయపడమని ఏసుక్రీస్తు బోధిస్తున్నారని తెలిపారు. దివిసీమ ఉప్పెన అనంతరం తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు చేపట్టిన దివిసీమ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో ప్రపంచ దేశాల నుంచి వచ్చిన క్రైస్తవ సంస్థల సేవలు మరువలేనివి అన్నారు. వైద్య విద్య అభ్యసించినప్పటికీ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం అని గ్రహించిన డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులు గత 24 ఏళ్ల నుంచి సమాజానికి విస్తృత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనాధ, పేద బాల బాలికలను ప్రోత్సహించి వారికి ఫీజులు చెల్లించి కార్పొరేట్ విద్య అందిస్తున్న తీరు స్ఫూర్తిదాయకం అన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ పేద విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న సురేష్ – రోజా దంపతులు ఆదర్శనీయులు అన్నారు. ప్రకృతి విపత్తులు కరోనా, వరదలు సంభవించినప్పుడు ఐవీఎం ట్రస్ట్ ద్వారా బాధితులకు సురేష్ – రోజా అండగా నిలిచిన తీరు మరువలేనిది అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఐవీఎం ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా వందలాది మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఐవీఎం సురేష్ ప్రశంసనీయులన్నారు. ఈ సందర్భంగా ఐవీఎం ట్రస్ట్ ద్వారా ఇంటర్, ఇంజినీరింగ్, మెడిసన్, డిప్లమో, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు చదువుతున్న వంద మంది పేద విద్యార్థులకు రూ.40లక్షలు స్కాలర్ షిప్ అందచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న 175 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.ఇరవై లక్షలు స్కాలర్ షిప్ అందచేశారు. 15మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.ఏడు లక్షలతో లాప్ టాప్స్ బహుకరించారు. ఈ సందర్భంగా అతిథులను సురేష్ – రోజా దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి విజయమ్మ, వేములపల్లి స్వితిన్ రాస్, వేములపల్లి సోఫీ, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, స్వచ్ఛ ఏపీ మిషన్ రాష్ట్ర డైరెక్టర్ బోలెం నాగమణి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ జయప్రసాద్, ఫణి, సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, మాజీ చైర్మన్ హనుమానుల బెనర్జీ, విశ్రాంత డీఎస్పీ కే.హరి రాజేంద్రబాబు పాల్గొన్నారు.

## రైతులకు ఏరియా కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి.

***కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన రైతు సంఘం నాయకులు.***



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 3 (వార్తప్రభ)** ప్రస్తుత వ్యవసాయ తరుణంలో వరి, మొక్కజొన్న, మిర్చి తదితర పంటకు కావలసిన యూరియాను రైతులకు కొరత లేకుండా అందజేయాలని రైతు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా ని కోరారు. మండలంలోని చిల్లకల్లు గ్రామానికి సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా విచ్చేసిన సందర్భంగా ఆయనను రైతు సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడి కాపులు కాస్తున్నారని యూరియాను రైతులకు ప్రభుత్వం సక్రమంగా సకాలంలో సరిపడ సరఫరా చేయకపోవడంతో రైతులు బ్లాకులో ఎక్కువ ధరకు కొనాల్సి వస్తుందని తక్షణమే ప్రభుత్వం రైతులకు కావలసిన యూరియాను ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా సరఫరా చేయాలని, నానో ఎరువులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సఘాల నాయకులు కోటా కృష్ణ, కె రామకోటి, కె సుశుడు, సిహెచ్ నరేంద్ర, షేక్ గౌస్ మియా, కె వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు భూమిని కేటాయించాలి



**కంకిపాడు సెప్టెంబర్ 1 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన మాదిగ కుల సంక్షేమ సంఘం వారు మాదిగల స్మశాన వాటికకు భూ సేకరణ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పోరంకి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కార్యాలయం నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య ఆధ్వర్యంలో మాదిగల కుల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగల కుల సంఘం పెద్దలు మాట్లాడుతూ పూర్వకాలం నుంచి ఉన్న స్మశాన వాటిక పూర్తిగా శవాలతో నిండిపోయినది దాని వలన చనిపోయిన వారికి ఖననం చేయుటకు భూమి కొరత ఏర్పడిందన్నారు. మరణించిన వారిని ఖననం చేయుటకు స్థలము లేక ఖననం చేయు సమయంలో పాత మృతి కళేబారాలను బయటకు తీసి చనిపోయిన వారిని ఖననం చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులమునకు చెందియున్న మేము ప్రభుత్వం వారి నుండి ఏ విధమైన ఆర్థికపరమైన సహాయం పొంది ఉండలేదన్నారు. ప్రస్తుత జనాభా పెరుగుదల కారణంగా సుమారు ఎకరం భూమిని స్మశాన వాటిక కేటాయించాలని, దళితుల సాంఘిక సంక్షేమ సబ్ ప్లాన్ నిధులు నుండి ఆర్థిక వనరులు నుంచి భూమిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

## విజయవాడ రూరల్ టిడిపి అధ్యక్షుడిగా కి మురళి శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):** విజయవాడ రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మంద మురళి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు మురళికి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం ఇచ్చి దుస్సాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంద మురళి కు అధ్యక్ష పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తన పనితీరుతో ఆ పదవికి వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి స్వతంత్ర కుమార్,జిల్లా కార్యదర్శి కూచిపూడి దిలీప్ కుమార్, ఎస్సీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి బొకినాల బెనర్జీ, కార్యదర్శి మంద బాపూజీ,జల్లి కాంతారావు,పులి దాసు,26 వార్డు అధ్యక్షులు కోట్ల రాజు,162బూత్ ఇంచార్జి తొమ్మండ్రు దేవిడ్ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 01(వార్తా ప్రభ ప్రతినిధి):**వినాయక చవితిని పురస్కరించుకుని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రామికనగర్ (కొత్తగేటు) నందు కేజీఎఫ్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు కౌన్సిలర్, వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు సోమవారం బహుమతులు అందజేశారు.అనంతరం ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో క్రమశిక్షణతో మెలుగుతూ ప్రజల మన్ననలు పొందుతున్న కేజీఎఫ్ యూత్ సభ్యులను అభినందించి ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

**భక్తులకు అన్న సంతర్పణ** వినాయక చవితిని పురస్కరించుకుని కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు) వద్ద శివ సిద్ధి గణేష్ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సంతర్పణను వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు ప్రారంభించారు. భక్తులకు స్వయంగా వడ్డించారు.

## ముండ్లపాటి శ్రీను ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 1( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామం లోని తూర్పు బజారు ఎస్సీ కాలనీకి చెందిన ముండ్లపాటి శ్రీను అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ స్వర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా విజయవాడలో హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, శ్రీను కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, శ్రీను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల నుండి పూర్తి స్థాయిలో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని భరోసా కల్పించారు.

## బైరెడ్డి వారి నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**కనిగిరి సెప్టెంబర్ 1 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కీర్తిశేషులు శ్రీమతి నిర్మలాదేవి దంపతుల కుమారుడు జస్వంత్ రెడ్డి, శ్రీమతి అనూష దంపతుల కుమార్తెకు సోమవారం పామూరు లోని శివాలయంలో ప్రధాన అర్చకులు పేద మంత్రాల నడుమ చిన్నారికి ఆద్య అను నామకరణం చేశారు. ఈ నామకరణం మహోత్సవంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని చిన్నారి ఆద్యను అక్షింతలతో ఆశీర్వదించి దీర్ఘాయుష్మాన్ భవ అని దీవించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు దంపతులు, కనిగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు పంచాయతీ కార్యదర్శి అరవిందా రెడ్డి ,పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, కొండా నరసింహులు, బండ్ల నారాయణ, పాయల తిరుపతయ్య, తడిక మళ్ల సుబ్బారావు,ఓగూరి ఏడుకొండలు, బద్దిపూడి మార్క్, టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ గౌస్ బాషా, హాజీ మస్తాన్, మొబీనా మౌలాలి, హాజీ గౌస్, బైరెడ్డి రమణారెడ్డి, కృష్ణారెడ్డి, వెంగళ్ రెడ్డి,మణి భూషణ్ రెడ్డి, మడతల వెంకట్ రెడ్డి, రెక్కల రమణారెడ్డి, దేవి రెడ్డి బాలు మహేంద్ర రెడ్డి, బైరెడ్డి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి ఆద్య ను ఆశీర్వదించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్.



**మచిలీపట్నం సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ పాల్గొని ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, పేద వర్గాలకు ఆశీర్వాదంగా మారింది. ప్రతి నెల 1 వ తేదీన పింఛన్లు లబ్ధిదారులకు నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి అందజేశారు. వృద్ధాప్యంలో ఆదాయ వనరు లేని వారికి ఈ పథకం ఆర్థిక భరోసా కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఇది జీవన భద్రతను కల్పిస్తుందన్నారు. పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గి, గౌరవప్రదమైన జీవనానికి ఈ పథకం తోడ్పడుతోంది అని అన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క లబ్ధిదారుడి పెన్షన్ కూడా తొలగించలేదు, ఎవరి పింఛన్ ఏ పరిస్థితుల్లోనూ తీసివేయడం జరగదు. ఎవరికీ ఏ కేటగిరీ ఉంటే ఆ కేటగిరిలో పెన్షన్ అందజేస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, పీత రాము, దేవి బ్రహ్మయ్య, తిరుమల శెట్టి పిచ్చియ్య, పెదసింగు నరసింహారావు, కొక్కిలిగడ్డ గోవిందు రాజులు గోకపై విజయ్ కుమార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**చేజర్ల సెప్టెంబర్ 01 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలుతో మరియు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు చూచనలతో చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామం నందు సోమవారం ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు గొల్లపల్లి 24 ఎల్ దక్షిణ కాలువ అధ్యక్షుడు ఉడత హజరత్తయ్య ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పింఛను అందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పేద ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన గురించి వివరించడం జరిగింది.

## వినాయక నవరాత్రుల సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 1( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు శ్రీ రుక్మిణి సత్య భామా సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయ మన గుడి కళ్యాణ మండపం లో పరాంకుశం బాలకృష్ణమాచార్యుల వారి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల పూజలు జరుగుతున్నాయి . అందులో భాగంగాపిల్లలకు ఆటల పోటీలు, డ్రాయింగ్ పోటీలు జరిగాయి .పోటీల్లో మొదటి సారైన మంచి స్పందన వచ్చింది, తల్లిదండ్రులు ,పిల్లల నుంచి విశేష స్పందన వచ్చింది . ఈ పోటీల్లో పాల్గొన్న పిల్లలందరికీ పరంకుశం బాల కృష్ణమాచార్యులు అభినందనలు తెలిపారు.

# తొర్రూర్ లో ఘనంగా ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెట్టుబడి 5 కోట్లు లాభం 7324.34 కోట్లు ఎల్ఐసి ఘనత: బిఎం సోములు**



**తొర్రూర్ సెప్టెంబర్ 1 (వార్తా ప్రభ)** 1956 సెప్టెంబర్ 1వ తేదీన భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) ఆవిర్భావం సందర్భంగా భారత ప్రభుత్వం 5 కోట్లు పెట్టుబడి (మూలధనం)తో మొదలైన సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఐదు శాతం భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)7324.34 కోట్లు డివిడెండ్ అందజేసిన ఘనత ఎల్ఐసి దేనని తొర్రూర్ బ్రాంచ్ మేనేజర్ భూక్య సోములు అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి 69 వ ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 28 కోట్ల మంది పాలసీదారులు, 14,85,000 మంది మంది ఏజెంట్లతో , 2048 పైచిలుకు బ్రాంచ్ లతో ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని తెలిపారు. 56 లక్షల కోట్ల స్థిరాస్తులు, 48 లక్షల కోట్ల లైఫ్ ఫండ్ కలిగి భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని కొనియాడారు. భారతదేశంలో ఏకైక ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు ధరావత్ శంకర్, ఉపేంద్ర నరసింహారావు, కళ్యాణ్, శివశంకర్ లతో పాటు లియాఫీ1964 బ్రాంచ్ సెక్రటరీ పాశం రమేష్,ఉపాధ్యక్షులు బాణాల బిక్షపతి , సీనియర్ ఏజెంట్లు రేగూరి వెంకన్న,ఎల్ల గౌడ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజ్ కుమార్ ,హరికృష్ణ, కృష్ణమూర్తి,వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, నాగేశ్వరరావు సోమన్న స్వాతి సిబ్బంది యాకుబ్ పాషా,పాషా తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఆర్ రెసిడెన్సి లడ్డు వేలం పాటలో లక్ష 16 వేలకు దక్కించుకున్న మురహరి రావు దంపతులు



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 1(వార్తాప్రభ):** కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి లడ్డు వేలం పాట కార్యక్రమం ఆదివారం జరిగింది. పోటాపోటీగా జరిగిన లడ్డు వేలంపాటలో పేరం మురహరి రావు దంపతులు రూ. 1,01,116/-వినాయకుడి లడ్డును వేలం పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఆర్ రెసిడెన్సి సభ్యులు, మురహరి రావు దంపతులను ఘనంగా సన్మానించి, లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ , మహేందర్, శ్రీనివాస్, నాగరాజు యాదవ్, శ్రీధర్, వాసు, హరి, శ్రీహరి, గోపికృష్ణారెడ్డి, విజయ్, చైతన్య రెడ్డి, మహేందర్ తదితరులు

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను పంపిణీ



**కోదూరు, సెప్టెంబర్ 1 (వార్తా ప్రభ)** :అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పింఛను అందిస్తుందని కోదూరు మండలం టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కోదూరు మండల పరిధిలో పెన్షన్ దారుల నివాసాలకు వెళ్లి దివ్యాంగులకు, పక్షవాత బాధితులకు, వృద్ధులకు పింఛన్ల పంపిణీ చేశారు. కొత్తగా 7,872 మందికి.4 వేలు చొప్పున స్పాజ్ పింఛన్లకు 3,15 కోట్లు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు,యూనిట్ క్లస్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్య లు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**సాక్షాత్తు కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదునే పక్కన పడేసిన వైనం**


ఫైల్ ఫోటో

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 1 (వార్తా ప్రభ)** పట్టణంలోని మున్సిపల్ అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వార్డులో సమస్యలు తీర్చాలని 19 మే 2025 న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో పట్టణ పౌరుడు గడ్డం రాంబాబు యాదవ్ గ్రీవెన్స్ నెంబర్ NTR202505192101 ద్వారా కలెక్టర్ లక్ష్మి శా, స్థానిక సభ్యులు శ్రీరామ్ తాతయ్య కు వినతి పత్రం అందజేశారు. దీనిని కలెక్టర్ లక్ష్మీ షా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ కు బదిలీ చేశారు. సమస్యలు పరిష్కారం చూపాల్సిన మున్సిపల్ అధికారులు సమస్యలు తీర్చాలంటే కౌన్సిల్ సభ్యుల ఆమోదం ఉండాలని ఫిర్యాదు దారుడికి సమాచారం ఇవ్వకుండానే సమస్యను పరిష్కరించినట్లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రభుత్వ వెబ్సైట్లో నమోదు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు నాలుగు మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరిగినా ఫిర్యాదుదారుడు తెలిపిన ఏ ఒక్క సమస్యకు పరిష్కారం మున్సిపల్ ఎజెండాల లో పెట్టకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర స్పందించి పట్టణాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో కోట్లాది నిధులు తీసుకొస్తున్న తమ ఆశయాలకు తూట్లు పొడిచి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని తమ వార్డులో సమస్యలు పరిష్కరించాలని ఫిర్యాదుదారుడు కోరుతున్నారు.

# బీసీ బిల్లు పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 1(వార్తాప్రభ):** అసెంబ్లీ సాక్షిగా బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు జిల్లా గణేష్ నేత తెలిపారు. అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రివర్యులు సితక్క ఆ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం గతంలో ఉన్నటువంటి రిజర్వేషన్లు యాభై శాతం మించకూడదనే నిబంధన జీవోను రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కి ఆమోదం కోసం పంపడం ఇది బిసి ప్రజలకు హర్షించదగ్గ విషయం బిసిలకు స్థానిక సంస్థల్లో రాబోయే ఎన్నికల్లో 42% కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడంతో ప్రతిపక్ష పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా ఉంది చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షాలు కూడా స్థానిక సంస్థల్లో 42% ప్రకటించి ఎన్నికలో పోటీచేయలని జిల్లా గణేష్ అన్నారు.

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



**అనుమసముద్రంపేట సెప్టెంబరు 01 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసినటువంటి తాటిపర్తి రాజేశ్వరి ని ఘనంగా సన్మానించారు మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని విద్యాశాఖ కార్యాలయంలో తాటిపర్తి రాజేశ్వరి శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం జ్యోతి డి సాయి ప్రసాద్ మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తాటిపర్తిరాజేశ్వరి కి శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ బృందము రాజేశ్వరి ఉద్యోగ సేవలను గురించి కొనియాడారు.

# వివిధ వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కే.యం. ప్రతాప్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబరు 1, (వార్తాప్రభ )** : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్, అయోధ్య నగర్, గార్డెన్ బస్తీలలో వినాయక మండపాల వద్ద సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, బిజిలి సాంబయ్య,బాలరాజ్ చంద్రశేఖర్ రెడ్డి, బాలు, ధన్రాజ్, శ్రీనివాస్, అచ్చిబాబు, శరభయ్య కుత్బుల్లాపూర్ గార్డెన్ బస్తి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల హరి వేణుగోపాల్,సలహాదారులు ఘనబోయిన నర్సింగ్ రావు, ఉప్పల హరి, సభ్యులు సురేష్, రాజేష్, రమేష్. అయోధ్య నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, రమేష్, భాస్కర్ గౌడ్, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసి గుప్తా జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు.

**వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో**



**తొర్రూరు సెప్టెంబర్ 01 (వార్తా ప్రభ)** జై వాసవి జై జై వాసవి సోమవారం వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి సందర్భంగా వాసవి క్లబ్ తరుపున తొర్రూర్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన (వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు చిదిరాల గీత ) గణపతి మండపాల వద్ద అన్నదానం మహా ప్రసాద వితరణ నిమిత్తం వాసవి క్లబ్ అధ్యక్షులు సి ఎన్ కే ఇన్ ఫ్రా డెవలపర్ వారి ఆర్థిక సహాయంతో త్రిశూల్ యువ కేంద్రం గణపతి మండపం దగ్గర 100 కేజీల బియ్యం శ్రీ విద్యానగర్ యువ మండల్ గణపతి మండపం దగ్గర 25 కేజీల బియ్యం లంబోదర యూత్ గణపతి మండపం దగ్గర 50 కేజీలు భగత్ సింగ్ యూత్ గణపతి మండపం దగ్గర 100 కేజీల బియ్యం నిర్వహణ కమిటీకి అందజేయడం జరిగింది . వాసవి క్లబ్ తరఫున సేవా కార్యక్రమాలు చేయడం ఆ భగవంతుడు ఇచ్చిన వరమని అధ్యక్షులు నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ ఇమ్మడి రాంబాబు ట్రెజరర్ గోపారపు నిరంజన్ విజయలక్ష్మి రైస్ మిల్ యజమాని బోనగిరి .శంకర్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మహంకాళి వెంకటేశ్వర్లు మరియు గణపతి భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఇలియోస్ర్బ్రూవరీలో కింగ్ఫిషర్ ఉత్పత్తి ప్రారంభం

**-ఏపీలో యునైటెడ్ బ్రూవరీస్ కార్యకలాపాలు విస్తరణ**

UNITED BREWERIES LIMITED
PART OF THE HEINEKEN COMPANY

**రాజమండ్రి: సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి** హైనెకెన్ కంపెనీలో భాగమైన యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్), ఆంధ్రప్రదేశ్లోని తూర్పు గోదావరిలో ఇటీవల లీజుకు తీసుకున్న ఇలియోస్ర్బ్రూవరీలో తమ ప్రతిష్టాత్మక బ్రాండ్ కింగ్ఫిషర్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సందర్భంగాయునైటెడ్ బ్రూవరీస్ డైరెక్టర్ వివేక్ గుప్తా మాట్లాడుతూఆంధ్రప్రదేశ్లో యుబిఎల్ తమ తయారీ కార్యకలాపాలను బలోపేతం చేస్తోంది అని నిదర్శనగా ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన ఇలియోస్ర్బ్రూవరీ ప్రతి నెలా 4.5 లక్షల బీర్ కేసుల తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. దీనితో శ్రీకాకుళంలోని బ్రూవరీ సామర్థ్యంతో కలిపి నెలకు 12 లక్షల కేసుల బీరు తయారీ సామర్థ్యాన్ని చేరుకుంటుందన్నారు. తద్వారా అధిక నాణ్యత గల బీర్ కోసం ఈ ప్రాంతంలో పెరుగుతున్న డిమాండ్ను తీర్చగలదు అని చెప్పారు. "ఇలియోస్ర్బ్రూవరీలో ఉత్పత్తిని ప్రారంభించటం అనేది ఆంధ్రప్రదేశ్లో స్థిరమైన వృద్ధి పట్ల మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు. ఉత్పత్తిని స్థానికీకరించడం, మా సరఫరా చైన్ ను బలోపేతం చేయడం , స్థానిక పర్యావరణ వ్యవస్థకు దీర్ఘకాలిక విలువను సృష్టించడం ద్వారా, పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ను తీర్చడానికి మేము మంచి స్థితిలో ఉన్నాము అని చెప్పారు. ప్రగతిశీల విధాన వాతావరణం , రాష్ట్రంలో మా ఉమ్మడి బ్రూవరీ నెట్వర్క్ మద్దతుతో కింగ్ఫిషర్ ప్రేమికులకు స్థిరంగా మంచి సేవలు అందించగలమని మేము నిర్ధారిస్తున్నాము అన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి, స్థిరమైన వృద్ధిని పెంపొందించడానికి , పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము" అని అన్నారు. ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి ద్వారా 500 కంటే ఎక్కువమంది జీవనోపాధికి ఇలియోస్ర్బ్రూవరీ మద్దతు ఇస్తుందని, ఇందులో ప్యాకేజింగ్, లాజిస్టిక్స్ మరియు పంపిణీ వంటి అనుబంధ పరిశ్రమలలో అవకాశాలను సృష్టించడం కూడా ఉంటుంది అని తెలిపారు.

# యూరియా కొరతపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన



**తొర్రూర్ సెప్టెంబర్ 1(వార్తా ప్రభ)**ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత తీర్చాలని దశల వారి ఆందోళన కు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం నేడు జరిగిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగించారు.రైతులు యూరియా కోసం చేస్తున్న పోరాటాలకు మద్దతుగా సెప్టెంబర్ 2 నుండి 10 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఆందోళన చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ఆందోళనలకు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా నేటికీ 5.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారని ఆరోపించారు. చైనా నుండి దిగుమతి కాలేదని ఆపరేషన్ సింధూర్ వల్ల దృష్టి పెట్టలేదని చిలక పలుకులు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా రైతాంగానికి ముఖ్యమైన యూరియా కొరత సమస్య ఎందుకు తెలియదని ప్రశ్నించారు. బాధ్యత మరిచిన బిజెపి పార్టీ యూరియా కొరతపై ఆందోళన చేయటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికల ప్రకారం అవసరమాకు యూరియాను తెప్పించుకోవటంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. తమ లోపాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. పంట పొలాలలో పనులు చేయాల్సిన రైతులు రాత్రి పగలు మరచి భారీ వర్షాలలో సైతం నిత్యం రోడ్లమీద నిరసన తెలియజేయాల్సిన దుస్థితికి కారకులు ఎవరని ఆయన ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్తో సెప్టెంబర్ 2 నుండి 10 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరుగు ఆందోళన కార్యక్రమంలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ కొంతమంది డీలర్స్ యూరియాలో బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముకోవడం సరికాదని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో శ్రీరాం పుల్లయ్య ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 1 (వార్తప్రభ)** మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీలను సెప్టెంబర్ 3 బుధవారం ఉదయం 9 గంటలకు అధికారుల సమక్షంలో లెక్కింపు జరుగును అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు మరియు ధర్మకర్తల మండల చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తెలియజేసారు.

# పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ తెలుగు తేజం - తెలుగు భాషా సేవ పురస్కారం



**సూర్యాపేట సెప్టెంబర్ 1, (వార్తాప్రభ)** : సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, కవిరత్న డాక్టర్ పోతుగంటి వీరాచారికి, తెలుగు తేజం తెలుగు భాషా సేవా పురస్కారాన్ని పల్నాడు జిల్లా నరసరావుపేట ఆదివారం సాయంత్రం భువనచంద్ర టౌన్ హాల్ వేదికగా తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా పూలమాల, శాలువతో మెమోంటో ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. వ్యవహారిక భాషా ఉద్యమపితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి తెలుగు భాషా దినోత్సవ సంబరాలు పురస్కరించుకొని వివిధ రంగాలలో... తెలుగు భాష తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి, తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరం సామాజిక సాహిత్య రంగంలో కృషి చేస్తున్నందుకుగాను, తెలుగుతేజం - తెలుగు భాషా సేవ పురస్కారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ...ఈ పురస్కారాన్ని అందజేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. టి. పార్థసారథి, జాతీయ, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరాచారిని కవి మిత్రులు బంధు మిత్రులు అభినందించారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.4.60 కోట్లతో సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాలు

**శంకుస్థాపన చేసిన మంత్రి గడ్డం వివేక్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి**
**నగరంలో ప్రతి వాడా, బస్తీ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ: మేయర్**



**జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 1 :(వార్తా ప్రభ ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లో రూ.4.60 కోట్ల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్లు, మౌలిక సదుపాయాల పనులకు సోమవారం మంత్రి గడ్డం వివేక్ , జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ప్రజలకు హామీ ఇస్తూ, ప్రతి వాడా, బస్తీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా మంత్రి మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు మల్ రెడ్డి రాంరెడ్డి , పటేల్ రమేష్ రెడ్డి, అజారుద్దీన్ , నవీన్ యాదవ్, భవాని శంకర్, నాయకులు పాల్గొన్నారు.

**పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : మేయర్ గద్వాల విజయలక్ష్మి** అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి క్యాంప్ కార్యాలయం లో జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో బంజారాహిల్స్ డివిజన్ లో పెండింగ్ వర్క్స్ పైన సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్ డివిజన్ లో పెండింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకొని రావాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

గోపనపల్లి తండా అభివృద్ధికి కృషి చేస్తాం.

# బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 1 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో తుల్జా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి,నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపనపల్లి తండా ప్రాంత అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించినందుకు తుల్జా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యువత,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జి.కొండూరు లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

## -మైలవరం నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద రూ.8.29 కోట్ల ఆర్థిక చేయూత





**జి.కొండూరు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కూటమి నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద ఇప్పటివరకు 1069 మందికి రూ. 8.29 కోట్ల ఆర్థిక చేయూత అందించినట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలంలో 40 మందికి రూ.23,89,677లు మంజూరైనట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద సత్వరమే ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పౌష్టికాహార వారోత్సవాలు



**పెడన,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల ఏడో తేదీ వరకు ఈ కార్యక్రమాలు ఆయా గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో జరగనున్నాయి. తొలిరోజు పట్టణంలోని ఒకటవ వార్డు పైడమ్మ తల్లి గుడి అంగన్వాడీ సెంటర్ మండలంలోని చేవేంద్ర గ్రామంలో కార్యక్రమంలో ఏర్పాటు చేసి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పసిపిల్లలకు విలువలతో కూడిన పోషకాహారం అందించాలని అన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం



**తిరువూరు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** పట్టణం 1,2 వార్డులలో ఇంటి ఇంటికి తిరుగుతూ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావువార్డులలో ఇంటిఇంటికి తిరుగుతూ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ, ప్రజల యోగక్షేమాలు, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎవరికైనా పెన్షన్ రాకపోతే తక్షణమే వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని అధికారం ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలిగిపోగు నిర్మల మున్సిపల్ కమిషనర్ మనోజ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తిరుపతి జిల్లా టెన్నికాయిట్ ఎంపిక..



**తిరుపతి,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** నాయుడుపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు తిరుపతి జిల్లా జూనియర్ మరియు సీనియర్ బాలబాలికల టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపికలు జరిగినవి. జిల్లాలోని పలు విద్యాసంస్థల నుండి 50 మంది బాల బాలికలు ఈ ఎంపికలో పాల్గొన్నారు. ఈ ఎంపికలు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు డా. బండి శ్యాంసుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్) సెక్రటరీ గెరిటి చెంచయ్య, ఉపాధ్యక్షులు పైడి కోటేశ్వరరావు, కె.మల్లికార్జున, ఈసి మెంబర్స్ చాట మునిరాజ, అరుణకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడినవి. ముఖ్య అతిథులుగా,స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని యన్. మంజుల, నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎ .నాగూరయ్య, సెక్రటరీ బట్టా సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఎన్ రామ్మోహన్ రావు, రొటేరియన్ యం. చంద్రశేఖర్ మరియు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.. జూనియర్ బాలికలు సి హెచ్. వెంకట జనని, జడ్పి హెచ్ఎస్ విందూరు,యస్. కె సుమయ జడ్పి హెచ్ఎస్ విందూరు , పి. ముని హన్సిక జడ్పి హెచ్ఎస్ పుదూరు ,బి. చెంచు అహల్య జడ్పి హెచ్ఎస్ పుదూరు. జూనియర్ బాలురు జె. వివేకానంద జడ్పి హెచ్ఎస్ అత్తివరం, , యన్. అభిలాష్ జడ్పి హెచ్ఎస్ తాల్వాయిపాడు, యస్. కె సిద్ధిక్ మున్నా ,జడ్పి హెచ్ఎస్ నాయుడుపేట, యస్. పుష్కర్ జడ్పి హెచ్ఎస్ తాల్వాయిపాడు, సీనియర్ బాలికలు కె. రోహిత జడ్పి హెచ్ఎస్ అత్తివరం, బి. సాయి మేఘన జడ్పి హెచ్ఎస్ అత్తివరం, , పి. చంద్రిక జడ్పి హెచ్ఎస్ పుదూరు, వై. మునెమ్మ జడ్పి హెచ్ఎస్ పుదూరు. సీనియర్ బాలురు జె. ప్రవీణ్ జడ్పీ హెచ్ఎస్ అత్తివరం,, కె. మధు,జడ్పి హెచ్ఎస్ అత్తివరం,కె. ఆర్య , జడ్పి హెచ్ఎస్ నాయుడుపేట, టి. నారాయణ జడ్పి హెచ్ఎస్ తాల్వాయిపాడు,

# ఆరో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు..

- సోమవారం శ్రీ సిద్ధి బుద్ధి గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు..
- గుడివాడ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో "చండీ హోమం"..





**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు ఆరో రోజుకు చేరుకున్నాయి. సోమవారం శ్రీ సిద్ధి బుద్ధి గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ఏడవ రోజు మంగళవారం శ్రీ నాట్య గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని ఈవో యార్లగడ్డ వాసు తెలియజేశారు. అలాగే సాయంత్రం వేళల్లో కళాకారులు నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయని కొనియాడారు. ముఖ్యంగా మాస్టర్ బధిర్‌నాథ్ మరియు ఉపాధ్యాయనీ లకు దేవస్థానం మరియు పాలకవర్గం తరపున ధన్యవాదాలు తెలుపుతూ.. దేవాదాయ శాఖ తరపున వైభవంగా ఈ ప్రదర్శనల నిర్వహణకు కృషీ చేస్తామని పేర్కొన్నారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

**పట్టణ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో.. :** గుడివాడ పట్టణ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవములు లో భాగంగా లోకకళ్యాణర్థం ఆదివారం ఉదయం చండీ హోమం నిర్వహించారు. తొలుత మండపం వద్ద కలశ స్థాపన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, శివునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ చండీ పారాయణం, హోమాలు, పూర్ణాహుతి తదితర పూజ కార్యక్రమాలను పదమూడు జంటలు కూర్చుని నిర్వహించారు. ఈ సందర్భంగా యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉభయ దారులచే ప్రత్యేక పూజలు జరిపించగా, బంటుమిల్లి రోడ్‌లో వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూర్ణాహుతి అనంతరం అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పై కార్యక్రమాల్లో ప్రపంచ ఆర్యవైశ్య కృష్ణాజిల్లా అధ్యక్షుడు యక్కిలి మణిదీప్, ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు కాళేపల్లి పవన్‌కుమార్, ముప్పిడి నాగరాజు, మండల బాలకృష్ణ, మండల మురళీ, అజయ్, వాసు, సంపత్, రమణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల నమ్మకం సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -చంద్రబాబు తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తి.. చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాము..

**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** కోట్లాది తెలుగు ప్రజల నమ్మకం సీఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తి కావడంతో ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మీడియా ముఖంగా ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు సీఎం అవ్వడం వల్ల లబ్ధి పొందిన కోట్లాదిమందిలో తాను ఒకటినని ఎమ్మెల్యే రాము అన్నారు. క్వాంటం వ్యాలీ సదస్సులో పాల్గొన్న అందరూ సీఎం చంద్రబాబును చూసి ఎంతో గర్వపడతారన్నారు. విజన్ ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఎన్ని గొప్ప కార్యక్రమాలు జరుగుతాయో ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికే కళ్లారా చూసారన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ ప్రజలను బాధ్యతగా భావిస్తే చంద్రబాబు ప్రజల బాధ్యతతో పాటుగా, అభివృద్ధిని కూడా చేసి చూపించారని అభివృద్ధికి నిలువెత్తు చిరునామా చంద్రబాబు అని ఆయన కొనియాడారు. చంద్రబాబు అంటే కోట్లాది తెలుగు ప్రజల నమ్మకమని ఆయన సీఎం అవ్వడం అనేది తెలుగు ప్రజల భాగ్యమని ఎమ్మెల్యే రాము అన్నారు. నాడు హైదరాబాద్ ను విశ్వ నగరంగా ఎలా



అభివృద్ధి చేశారో నేడు వైజాగ్, అమరావతి, రాష్ట్రంలోని పలు ప్రాంతాలను విశ్వ నగరాలుగా అభివృద్ధి చేసే దిశగా చంద్రబాబు సక్సెస్ అవుతున్నారన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని, ఏడాదిన్నర కూటమిపాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చంద్రబాబు పాలనదక్షతకు నిదర్శనమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -11వ వార్డు పింఛన్ల పంపిణిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. వైసీపీ దళారులు చేసిన అక్రమాలనే కూటమి ప్రభుత్వం సరిచేస్తుందని ఆయన చెప్పారు. స్థానిక 11వ వార్డులోనీ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం పంపిణీ చేశారు. వార్డులోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే.. పింఛన్ నగదును వారికి అందజేశారు. లబ్ధిదారులతో, పాటు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా స్థానిక మైనారిటీ పెద్దలు ఎమ్మెల్యే రాముకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెన్షన్ లబ్ధిదారులకు ఒకటో తేదీ కల్లా నగదు అందిస్తున్నామన్నారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలో లబ్ధిదారులందరికీ పెన్షన్ నగదు అందుతుందని, కేవలం అనర్హుల తొలగింపు ప్రక్రియ మాత్రమే నిర్వహిస్తున్నామని అసత్యాలు నమ్మవద్దని ఎమ్మెల్యే రాము అన్నారు. దళారుల అక్రమాలకు సరి చేస్తుంటే వైసీపీకి ఉలికెందుకని ప్రశ్నించారు.. ? వైసిపి దళారులు చేసిన అక్రమాలు బయటపడతాయని వారిలో ఆందోళన నెలకొందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం మంచి లక్ష్యంతో పెన్షన్ పథకాన్ని అమలు చేస్తుందని, అనర్హులైన వారు స్వచ్ఛందంగా పెన్షన్ వదులుకోవాలని ఎమ్మెల్యే రాము హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్ మోహన్ రావు, పోలాసి ఉమా, పంద్రాజు సాంబశివరావు, జానీ షరీఫ్, ఎస్కె మౌలాలి, సయ్యద్ జబీన్, కరిముల్లా, మల్లిక, ఎండీ రఫీ, సర్కార్, జానీ షరీఫ్, మున్వర్, షేక్ ఇబ్రహీం, పట్టపు చిన్న, నిమ్మగడ్డ సత్య సాయి, సయ్యద్ గఫార్, తులసీ రాణి, అస్మా, నూర్జహాన్, రషీద్ బేగ్, కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు, ఏ.ఈ రాజేష్, బిజెపి టూ టౌన్ అధ్యక్షుడు ఆర్కె, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి ఆధ్వర్యంలో.. :** సోమవారం 16వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో కలిసి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, వార్డు అధ్యక్షుడు బూసి విజయభాస్కర్, అచ్చి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి గోపి, అనపర్తి హిమగిరి, చల్లా వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ వృద్ధ్యాపంలో ఎవరిపైన ఆధారపడకుండా ఆర్థిక అవసరాలకు అండగా నిలిచేందుకు పింఛన్ల అందిస్తోన్న ఘనత సీఎం చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.

# అల్పపీడనంపై ఐఎండీ అప్‌డేట్... ఏపీలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**అమరావతి,కసెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఈ అల్పపీడనం ప్రభావంతో మంగళవారం, బుధవారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ హెచ్చరించింది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# మెరుగైన సమాజం కోసం మానవతా కృషి అభినందనీయం..



**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఆగస్టు నెల ఆఖరి ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ ఆఫీసు నందు సమావేశమై జరిగిన కార్యక్రమాలు జరుగుబోవు కార్యక్రమాలు అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో సమీక్షించారు. తరువాత అతిథులు నారాయణరెడ్డి -రమ్య రెడ్డి ని దుశ్వాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందించి మెమోంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి పేదరాలికి డయాలసిస్ నిమిత్తము 5వేల రూ॥లు అలాగే తాడేపల్లి శ్రీ సాయి శ్రీకాంత్ కు మెంటల్లీ రికార్డ్ అయినందువల్ల 5వేల రూ॥ నారాయణరెడ్డి రమ్య రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మెచ్చుకుని నారాయణరెడ్డి దంపతులు 5000 రూపాయలు చెక్కును సంస్థ కార్యకలాపాలకు బహూకరించారు. ఈ కార్యక్రమములో ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు, ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, కృష్ణాజిల్లా విద్యానిధి డైరెక్టర్ ఉప్పలపాటి మారుతి ప్రసాద్, ఉమ్మడి కృష్ణా జిల్లా కోశాధికారి అన్నపురెడ్డి గోపిరెడ్డి, సెక్రటరీ పద్మజ, కోశాధికారి రాధాకృష్ణ వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ జాయింట్ సెక్రటరీ చలువాది మోహనరావు కార్యవర్గ సభ్యులు సామి రామ్మోహన, వీర లక్ష్మయ్య మరియు గంట చంద్రశేఖర రావు కోన రామారావు తిరుపతయ్య దుడ్డు చిన్న సనకా సుబ్బారావు అర్జునరావు దంపతులు నాగేశ్వర శర్మ గారు రాఘవ మాస్టారూ రాఘవ మాస్టారు సీలింగ్ ఫ్యాన్ వితరణ సంస్థకు చేశారు. నరేష్ రమేష్ గార్లు బసవన్న రాధా శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గుత్తికొండ



**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా బిజెపి కృష్ణాజిల్లా పూర్వ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుత్తికొండకు సముచిత స్థానం కల్పించారని ప్రశంసించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, నాయకులు సూరే గాంధీ, అంగడాల సతీష్, ఎర్రపోతు అర్జున్, మాచర్ల రామకృష్ణ, శలంకాయల లీలాకుమారి, మురళీకృష్ణ, సంగటి త్రినాథ్, తదితరులు గుత్తికొండకు అభినందనలు తెలిపారు.

# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారిచే నూతన వస్త్రాలు పంపిణీ..



**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు బైసాని రాధా వెంకటేశం జయంతిని పురస్కరించుకొని వాసవి జాగృతి క్లబ్ గుడివాడ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ చౌక్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సిబ్బంది మరియు కిరణా షాప్ లో పనిచేసే హెల్పర్లకి ఆడవారికి చీరలు మగవారికి ప్యాంటు షర్టు అందజేశారు. ఈ సందర్భంగా శేగు బబిత మాట్లాడుతూ తన తండ్రి బైసాని రాధా వెంకటేశం జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం తనకెంతో సంతోషాన్ని కలిగించిదని ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేగు బబిత, క్లబ్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జనాలని పరిశీలించిన కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్



**గుడివాడ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక గుడివాడ పట్టణంలో పెద్ద కాలువ సెంటర్లో కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ అకస్మాత్ గా తనిఖీ చేశారు. గణేష్ నిమజ్జనాలు జరుగుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిమజ్జనాలు జరుపుకోవాలని అని ఎస్పీ ఆర్ గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్, టూ టౌన్ సీఐ జె ఆర్ కె హనీష్, రూరల్ సీఐ సోమేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనరులు దోచి పెడుతున్న కూటమి ప్రభుత్వం..

- రాష్ట్ర ప్రజల పై కనీస ప్రేమ లేని ప్రభుత్వం
- కోస్టల్ కారిడార్ రాసి ఇచ్చేయటానికి సన్నాహాలు

**కాకినాడ రూరల్, సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఏదైనా రాష్ట్రం లేక దేశం అభివృద్ధి చెందాలి అంటే అక్కడ లభించే వనరులను సద్వినియోగం చేసుకోవాలనీ తద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయి. కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం అలా ఉన్న వనరులన్నీ ప్రైవేట్ సంస్థలకు అప్పనంగా ఇచ్చేస్తూ రాష్టానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని రాష్ట్ర వై సి పి మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడక నాగమణి ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా పలు ప్రాంతాల్లో సముద్రపు ఇసుకలో పలు ఖనిజాల వేరు చేసి ఎగుమతులు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం పై జమ్మలమడక కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో కృష్ణా, గోదావరి బేసిన్ లో చమురు, గ్యాస్ వనరులను ప్రైవేట్ సంస్థలకు ఇచ్చేసాయి. లక్షల కోట్ల రూపాయలు ఆదాయ మార్గాలు ఉన్న వాటిని ఇక్కడ ప్రజలకు ఏమాత్రం లబ్ధి చేకూర్చకుండా కేవలం ప్రైవేట్ సంస్థలు ఆదాయాలు పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా సహాయ సహకారాలు అందిస్తున్నాయనిఅర్థమవుతుంది. ప్రస్తుతం కోస్టల్ క్యారిడార్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు జిల్లా నుండి ఇచ్చాపురం వరకు దాదాపు వందల కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం ఉంది.



ఈ ప్రాంతంలో అత్యంత విలువైన ఖనిజ సంపద ఇప్పుడు గుర్తించబడింది అదే సముద్రపు సాండ్... అంటున్నారు. సముద్రపు ఇసుక నుండి అత్యంత విలువైన ఇటాలియన్ లాంటి ఖనిజాలు దాదాపు 8 రకాలు లభిస్తాయని శాస్త్రవేత్తలు తేల్చారు. ఇప్పుడు దేశంలో ఉన్న బడా కంపెనీల కన్ను వీటిపై పడిందనీ ఆంధ్రప్రదేశ్లో భీమిలి ప్రాంతంలో శ్రీకాకుళం జిల్లా గార మండలం లో దాదాపు 900ఎకరాలు, విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం లో90 ఎకరాల్లో ఈ ఇసుక తవ్వకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి దాదాపు ఖాయం చేసినట్లు తెలుస్తుందని, కేవలం 2000 కోట్ల రూపాయలు పెట్టుబడితో లక్షల కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చుకోవడానికి ఆయా ప్రవేటి కంపెనీలు పోటీపడుతున్నాయని, యాట యాభై వేలు నుండి లక్ష కోట్లు వచ్చే ఆదాయాన్ని కేవలం ప్రభుత్వం 100 నుండి 150 కోట్లకు కట్టబెట్టడానికి చూడటం దారుణమన్నారు. ఈ ఇసుక నుండి వచ్చే ఖనిజాలకి విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉందని రాష్టానికి ఆదాయం పెరగాలి అంటే గ్లోబల్ టెండర్లు పిలవాలి, అప్పుడు డిమాండ్ పెరిగి మనకు ఆదాయం పెరుగుతుందని,ఆంధ్రప్రదేశ్కు 40 శాతం పైబడి లాభాల్లో వాటా ఉండాలన్నారు. అప్పుడే రాష్ట్రం అప్పులు తీర్చడానికి అవకాశం ఉంటుందని, గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సాండ్ విషయంలో కోర్టులో ఫీల్ వేసి ఆపించిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఆ ఫీల్ వేసిన వ్యక్తి తన కేసును ఉప సహకరించుకోవడం చూస్తుంటే... దీని వెనక చంద్రబాబు హస్తము ఉన్నట్లు స్పష్టమవుతుంద. కేజీ బేసిన్లో గ్యాస్ మరియు ఆయిల్ ను లక్షల క్యూబిక్మీటర్లు పట్టుకుపోతున్న గుజరాతి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చేస్తున్నది రాష్ట్ర ప్రజలు అందరికీ తెలిసిందే ప్రమాదాలు సంభవిస్తే వాతావరణం మార్పులు వస్తే ఆయా ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడతారు. అయితే దాని వలన వచ్చే ఆదాయం మాత్రం ప్రైవేటు కంపెనీలు పట్టుకుపోవడం చాలా విచిత్రమైన విషయం. ప్రస్తుతం సముద్రపు ఇసుకను కూడా ప్రాసెస్ చేసే యూనిట్లు వల్ల ఆయా ప్రాంత ప్రజలు అత్యంత వేడిని అనుభవించి తీవ్రంగా అనారోగ్య ల పాలవుతారు కానీ ఆదాయం మాత్రం ప్రైవేట్ కంపెనీలు పట్టుకుపోతాయి రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి ఆదాయ వనరులలో సగభాగం పైన లబ్ధి చేకూర్చుకుని ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కానీ కేవలం కంపెనీలకు వచ్చే ఆదాయాల్లో 8 శాతానికి మాత్రమే ప్రభుత్వం పరిమితి అవడం ఆయా కంపెనీలకు ఏ స్థాయిలో ఊడిగం చేస్తున్నాయో అర్థమవుతుందన్నారు .దీనిని రాష్ట్ర ప్రజలు ఒకసారి అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో వనరులను దోచేసి ఆయా ప్రాంత ప్రజలకు కనీసం ఇవ్వవలసిన వాటా కూడా ఇవ్వకుండా కేవలం ఒకటి రెండు కంపెనీలు పట్టుకుపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రజలు ఈ సముద్రపు ఇసుక విషయంలో అవగాహన పెంచుకుని అసలు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అన్యాయాలకు పాల్పడుతుందో గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉంది మేధావులు సంఘసంస్కర్తలు రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటాలు చేయవలసిన అవసరం ఉంది.

# అమ్మో..! ఆర్ఎంపి డాక్టర్లా...?

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపిలు

● నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న క్లీనిక్ లు ● జ్వరంతోనే క్లీనిక్ ఎదుట రోగులు గంటల తరబడి నిరీక్షణ ● అవసరం ఉన్నా లేకున్నా....రక్త పరీక్షలు ● డెంగ్యూ, టైఫాయిడ్ లక్షణాలంటూ రోగులను భయపెడుతున్న వైనం ● అధిక మోతాదులో సూది మందు, మందులు వాడకం ● ఆర్ఎంపి క్లీనిక్ ల పరిధిలో ఫార్మసిస్ట్ లేకుండానే మెడికల్ షాపుల నిర్వహణ ● మెడికల్ షాపులను తనిఖీ చేయని డ్రగ్ ఇన్స్పెక్టర్లు ●పట్టించుకోని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు



పేరుకే ఆర్ఎంపి డాక్టర్స్....! వారు చేసే వైద్యం ఎంబీబీఎస్ డాక్టర్స్ ను మరిపిస్తుందంటే అతిశయోక్తి కాదు.అదేంటని అనుకుంటున్నారా? నిజమే వారి సంపాదన రోజుకు వేల రూపాయ ల్లో ఉంటుందంటే నమ్మ శక్యం కాదు. సంపాదనే ధ్యేయంగా క్లీనిక్ లు నడుపుతున్నారు.రోగమేదో తెలియదు, రోగి చెయ్యి పట్టుకుంటారు.రోగిని రెండు వైపులకు తిప్పుతూ స్టెతస్కోపుతో పరీక్షిస్తారు. అయినా రోగం ఏమిటో చెప్పరు. తరువాత రక్త పరీక్ష చేయాలంటారు.వారు సొంతగా నడుపుతున్న లేదా తనతో లింక్ ఉన్న రక్త పరీక్ష కేంద్రానికి వెంటనే వెల్లమని సలహా ఇస్తారు.కొంతమంది ఆర్ఎంపి, పి ఎం పి లైతే డిజిటల్ పరికరాలు దగ్గర పెట్టు కొని తామే రక్త పరీక్ష చేసి రోగుల నుంచి వందల రూపాయలు దండు కుంటున్నారు.తరువాత రోగితో నీకు వైరల్ ఫీవర్ వచ్చిందనో లేక చికిన్ గున్య, డెంగ్యూ, టైఫాయిడ్ లేదా మలేరియా వ్యాధి లక్షణాలు కనబడుతున్నాయనో చెప్పి భారీ ఎత్తున ప్రిస్కీప్షన్ (మందుల చీటి) వ్రాసిస్తారు. ఈ మందులు క్రమం తప్పకుండా వాడి మళ్ళీ వారం తర్వాత కనిపించండని చెప్పి పంపిస్తారు. వారం రోజుల తర్వాత ఆ రోగి వచ్చి డాక్టర్ గారు నాకు జబ్బు నయం కాలేదని చెప్పడంతో చెయ్యాల్సిందంత చేశాను. ఇలా కాదు కాని విజయవాడలో నాకు తెలిసిన మంచి డాక్టర్ ఉన్నారు. ఆయన దగ్గరకు వెళ్ళండి రోగం త్వరగా తగ్గిపోతుందని చెప్పి వారిచ్చే కమీషన్ల కు కక్కుర్తి పడుతున్నారు.ఈ వారం రోజులలో ఆ రోగి నుంచి వేల రూపాయలు గుంజుతారు. కంపెనీ బ్రాండెడ్ మందులు కాకుండా నాసిరకం మందులు అంటగడుతూ రోగుల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు.ఇలా ప్రజల ఆరోగ్యం తో ఆర్ఎంపిలు చెలగాటం ఆడుతున్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.మరోవైపు డ్రగ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ షాపులు తనిఖీలు చేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**దీంతో ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం లో ఆర్ ఎం పి డాక్టర్లకు అడ్డే లేకుండా పోతోంది.**

**వివరాల లోకెలితే........**



**మైలవరం,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం పట్టణం పరిసర గ్రామాలలో కొంత మంది ఆర్ఎంపి బోర్డులు తగిలించుకొని తెలిసీ తెలియని వైద్యం చేస్తూ అమాయక ప్రజల నుంచి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నా రు.జ్వరంతో క్లినిక్ లకు వచ్చే రోగులకు నొప్పి తెలియ కుండా చెరుకు గడలను నమిలి పీల్చి పిప్పి చేసినట్లు రోగులను ఆర్ఎంపి లు పీల్చి పిప్పి చేస్తున్నారు.ప్రాథమిక వైద్యం చేయాల్సిన ఆర్ఎంపిలు ఎంబీబీఎస్ వైద్యులు మాదిరిగా ఖరీదయిన మందులు వాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.మైలవరం టౌన్, పరిసర గ్రామాలలో క్లినిక్ లు నడుపుతున్న చాలా మంది ఆర్ఎంపి, పి ఎం పి లు ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా సొంతగా మెడికల్ షాపులు పెట్టి వ్యాపారం చేస్తున్నారు.ప్రైవేట్ మెడికల్ రిప్రజెంటెటివ్ లు ఉచితంగా ఇచ్చే శాంపిల్స్ ను కూడా కాసుల కక్కుర్తితో రోగులకు అంటగడుతు న్నారు. బ్రాండెడ్ కంపెనీ మందులు కాకుండా ఎక్కువ మార్జిన్ వచ్చే వివిధ రకాల కంపెనీలకు చెందిన నాసిరకం మందుల వాడకంపైనే ఆర్ఎంపి లు ఆసక్తి చూపుతున్నారు.ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలకు తావిస్తోంది.మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విష జ్వరాలు డెంగ్యూ,టైఫాయిడ్, మలేరియా భారిన పడి పెద్దలు,పిల్లలు సైతం మంచంలో మూలుగుతు న్నారు.అయినా జిల్లా అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్లయినా లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు.

**మెడికల్ షాపుల్లో కనిపించని ఫార్మసిస్టులు:** మెడికల్ షాపులలో ఫార్మసిస్టులు మాత్రమే డాక్టర్లు రాసిన ప్రిస్కిప్షన్ (మందుల చీటి)ని చూసి మందులు ఇవ్వాలి. కానీ మైలవరం టౌన్,పరిసర గ్రామాలలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ ఎం పి క్లినిక్ లకు చెందిన మెడికల్ షాపులలో 90 శాతం పైగా షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండానే రోగులకు మందులు ఇస్తున్నారు.కొన్ని మెడికల్ షాపులలో అయితే ఎం ఆర్ పి కాకుండా వారికి ఇష్టమొచ్చినట్లుగా రేట్లు వేసి మందులు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా డ్రగ్ ఇన్స్పెక్టర్లు మెడికల్ షాపుల ను తనిఖీలు కూడా చేయడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ లు నడుపుతున్న ఆర్ఎంపిలపై తగిన చర్య లు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## భారతీయ జీవిత బీమా సంస్థ ప్రపంచంలోనే అత్యుత్తమమైన భీమా సంస్థ

**-సీనియర్ డివిజనల్ మేనేజర్ డా. జి సుధాకర్ బాబు.**




**మచిలీపట్నం,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ది. 01-09-2025 నుండి 04-09-2025 వరకు జీవితబీమా వారోత్సవాలు నిర్వహించ బడుచున్నాయి. ఈ సందర్భంగా ది. 01-09-2025న ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ డా॥జి.సుధాకర్ బాబు పతాక ఆవిష్కరణ చేసి బీమా వారోత్సవాలను ప్రారంభించారు. ది. 01-09-2025న ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కె.వి. రామకృష్ణ విచ్చేసి జీవితబీమా వారోత్సవాలను ప్రారంభించినారు. డివిజనల్ ఆఫీసు నందు జ్యోతిప్రజ్వలన చేసిన పిదప సీనియర్ సివిల్ జడ్జి ఎలిసి ఉద్యోగులకు మరియు పాలసీదారులకు శుభాభినందనలు తెలిపినారు, మరియు పేద ప్రజలకు, స్త్రీలకు మరియు వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ ద్వారా అందజేయబడుతున్న న్యాయ సహాయాన్ని వివరించారు. జీవితబీమా సీనియర్ డివిజనల్ మేనేజర్ డా॥ జి.సుధాకర్ బాబు ఎలీస్ఐసి అందిస్తున్న సేవలను గురించి వివరిస్తూ, ప్రతి మనిషి తప్పనిసరిగా జీవితబీమా పొంది వారి కుటుంబాన్ని సురక్షితం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలీస్ఐసి పాలసీదారులకు అందిస్తున్న అనేక రకాలైన ఆన్లైన్ సర్వీసెస్ గురించి వివరించారు. భారతీయ జీవితబీమా సంస్థ ప్రపంచంలోనే అత్యుత్తమ జీవితబీమా సంస్థ అని తెలిపినారు. భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా భారతీయజీవిత బీమా సంస్థ సేవలను అందిస్తుందని తెలిపారు. జీవితబీమా వారోత్సవాల సందర్భంగా కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన మరియు ఎలక్యూషన్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా పీ4 అమలు

● స్వర్ణాంధ్ర సాకారానికి పేదరిక నిర్మూలన కీలకం ● మార్గదర్శుల చేయూతతో బంగారు కుటుంబాల ఎదుగుదల ● సమాజ పురోగతికి చేయందించేందుకు ఎందరో ముందుకొస్తున్నారు ● పీ4 లబ్ధిదారుకు ఆటోను అందజేసే కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ



**నందిగామ,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :**ముఖ్యమంత్రి సంకల్పమైన స్వర్ణాంధ్ర సాకారానికి పేదరికం లేని సమాజం కీలకమని, ఈ నేపథ్యంలో పేదలు అన్ని విధాలా ఎదిగేందుకు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమం రాష్ట్రంలో యజ్ఞంలా అమలవుతోందని, జిల్లాలోనూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ,కేసీపీ లిమిటెడ్ ప్రతినిధులతో కలిసి ముప్పాళ్లకు చెందిన పీ4 బంగారు కుటుంబ లబ్ధిదారు కోట వెంకటరత్నం కుటుంబానికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పీ4 కార్యక్రమం అమలవుతోందని ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు లక్ష బంగారు కుటుంబాలు ఉన్నాయని ఇప్పటికే 6,400 మంది మార్గదర్శులు ముందుకొచ్చారన్నారు. కుటుంబాల ఆర్థికాభివృద్ధికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో చేయూతనందిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వైద్య సేవలు, విద్యా సేవలు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి మార్గాలు,ఉద్యోగ అవకాశాలు ఇలా వివిధ మార్గాల్లో చేయందిస్తున్నారన్నారు. ముప్పాళ్లకు చెందిన బంగారు కుటుంబ సభ్యుడు రోజంతా కష్టపడి సంపాదించినదంతా ఆటో అద్దెకే సరిపోతుందని.. అందుకే మార్గదర్శి ద్వారా ఆటోను సమకూర్చడం జరిగిందన్నారు. 60 శాతం మొత్తాన్ని కేసీపీ అందించిందని, మిగిలిన 40 శాతం మొత్తం బ్యాంకు రుణంగా అందజేయడం జరిగిందన్నారు. దీంతో రోజుకు రూ. 700- రూ. 800 వరకు ఆదాయం వస్తుందని, దీంతో ఆ బంగారు కుటుంబానికి ఆర్థిక సాధికారత సొంతమవుతుందన్నారు. ఇప్పటికే వెంకటరత్నం గుండె శస్త్రచికిత్సకు కూడా సాయమందించడం జరిగిందన్నారు. ఎందరో పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, స్వచ్ఛంద సంస్థలు తాము కూడా మార్గదర్శులుగా బంగారు కుటుంబాలకు చేయూతనిస్తామని ముందుకొస్తుండటం ఆనందం కలిగిస్తోందన్నారు. సమాజం వెన్నుదన్నుతో ఎదిగాం.. సమాజం ఎదుగుదలకు తమవంతు భాగస్వామ్యం అందించాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావొచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, కేసీపీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.మధుసూదనరావు, సిబ్బంది, ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం గా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 30 సం.లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు కృష్ణ ప్రసాద్ అభినందనలు



**పెడన,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము అని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో అన్నారు.. ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు గారు 30 ఏళ్ళ క్రితం సీఎం గా బాధ్యతలు చేపట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్నటువంటి హైదరాబాదును అభివృద్ధిపరిచి హైటెక్ సిటీ ఏర్పరచి అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత మన చంద్రబాబు నాయుడుది అని అన్నారు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తీసుకువచ్చిన పథకాలు వలన అభివృద్ధి కార్యక్రమాల వలన రాష్ట్ర అభివృద్ధి ప్రగతి బాట పట్టిందని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. దేశంలోనే సంచలనం సృష్టించిన ప్రజల వద్దకు పరి పాలన అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి సుపరిపాలన అందించడం జరిగింది అని అదే విధంగా జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి రాష్ట్రంలో అభివృద్ధి లో ప్రజల భాగస్వామ్యం కల్పించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు బీసీలకు ఆదరణ పథకం ద్వారా పని ముట్లు యిచ్చి బీసీ లను ఆదుకోవడం జరిగింది అని, మైనార్టీలకు సంక్షేమము, భద్రత ,ప్రత్యేక పథకాల ద్వారా మైనారిటీలకు న్యాయం చేయడం జరిగింది అని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు రాష్ట్రంలో తొలిసారి డ్వాక్రా సంఘాల ను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించి మహిళలకు పెద్దపీట వేయటం జరిగింది అని అన్నారు విజన్ 2020 తో పాలనకు కొత్త రూపు తీసుకువచ్చి విద్యారంగంలో మార్పులు చేసి ఒక లక్ష 80 వేల టీచర్ల నియామకాన్ని చేయడం జరిగింది. డిజిటల్ గవర్నన్స్ సేవలు సులభతరం చేసి,స్వచ్ఛభారత్ కమిటీకి నేతృత్వం వహించిన ఘనత అదేవిధంగా పేదవాడికి అన్న కాంటీన్ ఏర్పాటు చేసిన ఘనత మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి దక్కిందని అని కాగిత అన్నారు. దళితుల కోసం ఎస్సీ వర్గీకరణ అమలపరిచి ఎస్సీలను ఆదుకోవటం జరిగింది. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పార దర్శక పాలన అందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని తపనతో రైతులకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి 2027 కి రైతులకు వరం అందించాలని కోరికతో పరితపిస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ధన్యవాదములు చెప్పుకుంటూ పి 4 ద్వారా పేదరిక నిర్మూలన రూపుమాపాలని ఉద్దేశంతో పేదవాడికి ఆదుకునే విధంగా ధనికుడు గ్రామాలను దత్తత తీసుకుని పేదరికాన్ని నిర్మూలించాలి అని తపన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ది అని కాగిత అన్నారు

## బీసీల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తాం

● విలేకరుల సమావేశంలో స్పష్టం చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



**పెడన,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** బీసీ సామాజిక వర్గాలు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జాతీయ బీసీ సంక్షే మ సంఘం నాయకులు స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షునిగా గూడవల్లి కృష్ణార్జునరావు నేత్రుత్వంలో ఏర్పడిన నూతన కమిటీ సోమవారం నాడు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కులాలకు మతాలకు అతీతంగా బీసీల సమస్యల పట్ల తాము పని చేస్తామని అన్నారు. సంఘం జాతీయ అధ్యక్షుడుఆర్ కృష్ణయ్య నేతృత్వంలో కమిటీలను పటిష్టవంతం చేస్తున్నామన్నారు. పని చేసే వారికే పదవులను కట్టబెడుతున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాము పని చేస్తామని తెలిపారు. సమస్య ఎక్కడుందో తాము అక్కడ ఉంటామని అన్నారు. త్వరలోనే పట్టణంలో సంఘం కార్యాలయాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. తమకు ఈ పదవిలను అప్పగించిన జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాని నూకనమ్మ రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామర్తి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శికాలేపు సూరిబాబు నియోజకవర్గ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి వేముల ప్రసాద్ మండల అధ్యక్షుడు మట్ట వెంకటేశ్వరరావు ఇతర నాయకులు జంపాన ఫకీర్ తమ్మన శ్రీను బత్తుల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల సోమన్న "వేకువ చుక్క" పుస్తకావిష్కరణ

-గద్వాల సోమన్నకు "తెలుగు తేజం" పురస్కారం





**కర్నూలు,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగల దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యా యుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్య వేత్త, బాలబంధు గద్వాల సోమన్న ను శ్రీశ్రీ కళావేదిక అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన "తెలుగు తేజం"పురస్కారం వరించింది. పల్నాడు జిల్లా, నరసరావుపేటలో భువనచంద్ర టౌన్ హాల్ లో శ్రీశ్రీ కళావేదిక నిర్వహించే తెలుగు భాష సాహితీ సంబరాల కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.అత్యల్ప కాల వ్యవధిలో 77 పుస్తకాలు ముద్రించి,పలు చోట్ల ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి గద్వాల సోమన్న విశేష కృషికిగాను సత్కరించారు. అనంతరం వీరి 77వ పుస్తకం "వేకువ చుక్క" ను నరసరావుపేట శాసన సభ్యులు డా.చదవలవాడ అరబింద బాబు, శ్రీశ్రీ కళావేదిక సి. ఇ. ఓ డా కత్తిమండ ప్రతాప్ మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదుగాఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆరెకటిక నాగేశ్వరావు, సంజీవ్ రాయుడు,కె. నాగేశ్వరయ్య, కవులు, కళాకారులు పాలొగొన్నారు. కృతికర్త,అవార్డు గ్రహీత గద్వాల సోమన్నను పాఠశాల హెడ్మాస్టర్ ఏ. జాన్సన్,తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు అభినందించారు.

## ప్రతి విద్యార్థి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి : ఆనందకృష్ణన్

**తిరుపతి,సెప్టెంబరు 1 (వార్తాప్రభ) :** స్థానిక కరకంబాడి రోడ్డు లో ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆద్వర్యంలో బీటెక్ 2025-26 సంవత్సరంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చేరిన మొదటి సంవత్సర విద్యార్థులకు "నాంది %-% ఈ సి ఈ విభాగ ఒరియెంటేషన్ " సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విప్రో సంస్థ నేషనల్ హెడ్ ఆనందకృష్ణన్ విచ్చేసి కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ , ఈ సి ఈ విభాగాధిపతి ,డీన్ లు కలిసి జ్యోతి ప్రజ్వలన తో ఒరియెంటేషన్ 2025 ను ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆనందకృష్ణన్ మాట్లాడుతూ నాల్గు సంవత్సరాల ఇంజనీరింగ్ చదివే కాలంలో వివిధ అంశాలను తెలుసుకొని నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మారుతున్న కాలానుగుణంగా కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అసోసియేషన్ ల ద్వారా జరిగే పోటీలు ,వివిధ ప్రదర్శనలు ,ప్రాజెక్టు ల రూపకల్పన దిశగా అడుగులు వేయాలని కోరారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ద్వితీయ సంవత్సరం నుండి ఆధునిక సాంకేతికత రంగంలో విజయం సాదించడానికి తగ్గ 5జి ,కృతిమ మేధా,కంప్యూటరు ప్రోగ్రామింగ్ కోర్సు లను ఇంటర్న్ షిప్ ల ద్వారా ఆన్లైన్ లో గాని ఆఫ్లైన్ గాని



చేయాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర రెడ్డి మాట్లాడుతూ చదువు లో నిత్యం శ్రమిస్తూ ఆట పాటల్లోగూడ రాణించే విధంగా కళాశాల యాజమాన్యం వివిధ క్లబ్ ల ద్వారా అవకాశాలు కల్పిస్తుందని తద్వారా ఇతరత్ర ఉద్యోగ నైపుణ్యం పొందగలుగుతారని తెలిపారు. ఈ సి ఈ విభాగాధిపతి డాక్టర్ డి .శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ పరంగా అందరకి సమాన అవకాశాలు ఉంటాయని వర్క్ షాప్ లు,సదస్సు ఎక్స్పోల ద్వారా ప్రాక్టికల్ స్కిల్స్ అలవాడతాయని సూచించారు. డీన్ ఎలెక్ట్రికల్ సైన్సెస్ డాక్టర్ ఎస్. ఏం. ఏ. కె .ఆజాద్ , డీన్ ఆకడమిక్స్ డా ఓ .ఈశ్వర్ రెడ్డి , డీన్ స్టూడెంట్ అఫ్ఫైర్స్ కమిటీ డాక్టర్ వి. మధురిమ, వైస్ ప్రిన్సిపల్ డా తారకేశ్వర్ పాల్గొని ఇంజనీరింగ్ లో కళాశాల రూల్స్ మరియు రెగులేషన్ లతో పాటు క్రమశిక్షణ తో సక్సెస్ అవ్వడానికి మెళుకువలు, సూచనలు తెలియ చేశారు. సీనియర్ విద్యార్థులు కాలేజీ లో తమ అనుభవాలను మరియు సాధించిన విజయాలను పంచుకొని విద్యార్థుల లో స్ఫూర్తిని నింపారు. ఆత్మ విశ్వాసంతో, ధృడ సంకల్పంతో ముందుకు సాగితే అన్నింటా విజయం వరిస్తుందని తెలిపారు. ఒక్కడిగా కాకుండా తోటి విద్యార్థులతో కలిసి అభిప్రాయాలను షేర్ చేసుకోవడం వలన మరింతగా రాణించ వచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మొదటి సంవత్సర విద్యార్థులు ఎస్ వీ సీ ఈ లో సీటు రావడం ఎంతో గర్వంగా ఉందని తమ నైపుణ్య సాదన కు ఈ కాలేజీ ఒక వేదిక అవుతుందని ఆకాంక్షించారు . కళాశాల ఛైర్మన్ ఏ .గంగి రెడ్డి ,వైస్ ఛైర్మన్ ప్రకాశ్ అంబవరం ,సెక్రెటరీ ప్రదీప్ అంబవరం లు నూతనంగా కాలేజీ లో అడుగు పెట్టిన విద్యార్థులను అభినందించారు. తమ కళాశాల విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారని అందుకు తగ్గ వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమన్వయకర్త డాక్టర్ సి .రాజు,వివిధ విభాగాధిపతులు మరియు ఎలక్ట్రానిక్స్ విభాగ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188